నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
సోమవారం | మార్చి 25, 2024 | www.navatelangana.com

అనుమానస్పద వాహనాలపై నిఘా పెట్టాలి

అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



నవతెలంగాణ-వరంగల్

అనుమానాస్పద వాహనాల పై నిఘా ఉంచాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, జీడబ్ల్యూఎంసీ కమి షనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదే శించారు.ఆదివారం వరంగల్ (తూర్పు) పరిధిలోని ఎంజీఎం కూడలి అన్ లిమిటెడ్ వద్ద గల ఎస్ఎస్‌టి చెక్ పోస్ట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి సమర్థవంత నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏఆర్‌ఓ మాట్లాడుతూ ఎస్ఎస్‌టీ బందాలు సమర్థవంతంగా నిబద్ధతతో విధులు నిర్వహించాలని, ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలను పక్కగా పాటిం చాలని, ప్రతి వాహ నాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూ చించారు. డబ్బు, మద్యం ఇతర వస్తువుల తరలింపుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అ నంతరం రిజిస్టర్‌ను కమిషనర్ పరి శీలించారు. ఈ కార్య క్రమంలో ఎస్ఎస్టీ టీమ్ ముఖ్యఅధికారి శ్రీనివాసరెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.



విరుగ భూసిన మోదుగు చెట్టు..!

నవతెలంగాణ-చెన్నరావుపేట

హోలీ వచ్చిందంటే చాలు పూర్వం గ్రామాల్లో పిల్లలు మోదుగుపూల చెట్ల తిరిగి పూలను సేకరించి రంగు చేసుకుని ఆడుకునేవారు. ఆ పూల నుంచి వచ్చే సహజమైన రంగు ఎలాంటి హామీ కలిగించదు. కానీ ప్రస్తుత కాలంలో యువత రసాయన రంగులు, కోడిగుడ్డు కొట్టుకుంటూ అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు.అయితే ప్రతి ఏడాది కాముని పౌర్ణమి సమయంలో మోదుగుచెట్లపై పూలపై విరగబూస్తాయి. ఈ ఏడాది సైతం మోదుగుపూలు విరగబూసిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. యువత, పిల్లలు సహజసిద్ధమైన మోదుగు పూల రంగులతో ఆడుకోవాలని ఇప్పటికీ పెద్దలు సూచిస్తున్నారు.



బాధిత కుటుంబానికి 'చల్లా' పరామర్శ

నవతెలంగాణ కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ పరిధిలోని బొల్లికుంట గ్రామానికి చెందిన బాధిత కుటుంబాన్ని ఆదివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. బొల్లికుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తుమ్మ సాగర్‌రెడ్డి తల్లి తుమ్మ శకుంతల ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి సాగర్ తోపాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో 17వ డివిజన్ కార్పొరేటర్ బాబు, స్థానిక నాయకులు ఉన్నారు.



చిన్నచిన్న కలహాలతో ఆత్మహత్య చేసుకోవద్దు

గీసుగొండ సీఐ పవన్‌కుమార్

నవతెలంగాణ గీసుగొండ

ప్రతి కుటుంబంలో గొడవలు ఉంటాయని, ఆ చిన్న చిన్న కలహాలకు చావే మార్గం అనుకోకుండా ప్రశాంతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని ఎస్‌హెచ్‌ఓ పవన్ కుమార్ అన్నారు. వరంగల్ మహానర పరిధిలోని 17వ డివిజన్ గోపాల్‌రెడ్డి నగర్‌లో మత శివకుమార్ ఇటీవల కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకోగా అతని కుటుంబ సభ్యులకు పవన్‌కుమార్ క్వింటాల్ బియ్యం, రూ.5వేల ఆర్థికసాయం చేశాడు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకన్న, జానీపాషా ఉన్నారు.



ఎంపీటీసీకి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని దౌలత్‌నగర్ శివారు తీతామన్‌తండాలో ఎంపీటీసీ మాలోత్ కాంతమ్మ-లాలు తల్లి మృతి చెందగా ఆదివారం అంతిమ యాత్రలో మాజీ జెడ్పీటీసీ పంతులు నాయక్ పాల్గొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్టెడ్ సభ్యులు మహ్మద్ సర్వర్, ఎంపీటీసీ మాద్గుల రాజు, ఆర్‌డబ్ల్యుఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాలోత్ చందూ లాల్, మాలోత్ గోపి, జాటోత్ భద, భల్లు, కోప్యా, జనార్ధన్ పాల్గొన్నారు.



నిరుపేద దశదిన కర్మకు 'మారుతి' భరోసా

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జిల్లా కేంద్రంలోని భాస్కర్ గడ్డకు చెందిన నిరుపేద ఆదివాసి బిడ్డ అయిన కాల్నేని రమేష్ కూలి పని చేసుకుంటూ భార్యను, వారి పిల్లల్ని పోషించుకునే వాడు. వీరికి ఉండడానికి ఇల్లు తినడానికి తిండి కూడా లేని పరిస్థితి. దురదృష్టశత్తు రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో దశదిన కర్మ చేసేందుకు కూడా ఆర్థిక స్తోమత లేకపోవడంతో జయశంకర్ ఫౌండేషన్ గురించి తెలుసుకొని వారిని పరామర్శించి దశదిన కర్మకు తనవంతుగా సొంత డబ్బులతో కర్మ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న, యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు, పిడుగు ఓదెల్, గణపతి, తదితర సభ్యులు పాల్గొన్నారు.

సర్కార్ బడులపై ఎస్‌హెచ్‌జీ పర్యవేక్షణ

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు

బడి నిర్వహణపై ఈ కమిటీలకే బాధ్యతలు

క్షేత్రస్థాయిలో కార్యకలాపాల నిర్వహణ...

అధికారులకు అనుసంధానంగా కమిటీ..



నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వాలు గతం నుండి అనేక కమిటీలు నిర్వహిస్తూ వస్తున్నాయి. ముఖ్యంగా విద్యా కమిటీ, పేరెంట్స్ కమిటీ తదితర కమిటీలు ఉన్నప్పటికీ సర్కార్ బడులలో విద్యార్థుల చేరికలు పూర్తిస్థాయిలో లేకపోవడం, విద్యార్థులు నిష్పత్తికి ఉపాధ్యాయ నిష్పత్తి సమతుల్యంగా లేకపోవడం తదితరమైన కారణాలు జిల్లా పరిషత్, మండల పరిషత్తు స్థాయిలో అనుకునంత స్థాయిలో లక్ష్యాలు నెరవేరక పోతున్నాయన్నాయి. ఈ క్రమంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్వయం సహాయక బందాలను (ఎస్‌హెచ్‌జీ) స్థానికంగా ఉన్న ప్రభు త్వ పాఠశాల పూర్తి పర్యవేక్షణ నిర్వహణ విషయ బాధ్యతలను జిల్లాస్థాయి అధికారులతో అనుసంధానం చేస్తూ నియామవళిని పొందుపరుస్తూ జీవో ఇచ్చింది. ఈ జీవో ప్రకారం స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కన్వీనర్‌గా, స్వయం సహాయక బందంలోని మహిళ అధ్యక్షురాలిగా, ప్రతి తరగతి నుండి ముగ్గురు మహిళ సభ్యులతో సంయుక్తంగా ఆర్థిక లావాదేవీలుతో పాటు పాఠశాల పనితీరు సిబ్బందిపై పర్యవేక్షణ, మధ్యాహ్న భోజనం, మౌలిక వసతులపై పర్యవేక్షించేందుకు చర్యలు తీసుకున్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు

దీనికిగాను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పేరుతో స్వయం సహాయక గ్రూపు అధ్యక్షురాలు, ప్రధానో పాధ్యాయుల పేరిట ఉమ్మడిగా చెక్‌పవర్‌ను ప్రభుత్వం కల్పించింది. రానున్న రోజుల్లో ప్రభుత్వం తీసుకునే ఆర్థికంగా ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్లను పాఠశాలకు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన విషయాలపై కార్యనిర్వాహక పనితీరును ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ద్వారా నిర్వహణ కమిటీ తీసుకునే నిర్ణయాలు చర్యలు తీసుకున్నారు. పాఠశాల పరివేక్షణ మౌలిక సదుపాయాల గురించి జిల్లా అధికారులకు ఆన్‌లైన్‌లో తెలియజేసేందుకు ప్రత్యేక వెబ్‌సైట్‌ను సైతం సమకూర్చారు.

కమిటీతో సర్కార్ బడులు నిలదొక్కుకునేనా...

సర్కార్ బడుల్లో రోజురోజుకీ విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోవడంతో ఉపాధ్యాయులు విద్యార్థులను చేర్పించే దిశగా అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ స్థానికంగా ఉన్న ప్రజల భాగస్వామ్యం అనుకున్నంత సహకారం లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో సర్కార్ బడుల్లో విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉంటుంది. అయితే నూతన విద్యా కమిటీ వల్ల కూడా విద్యార్థుల నమోదు శాతం పెంచడం సాధ్యమయ్యేనా అనే అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి.

జిల్లా అధికార యంత్రాంగానికి అనుసంధానంగా...

పాఠశాల పనితీరు, ఉపాధ్యాయులు, విద్యార్థుల కార్యక్రమా నిర్వహణ పాఠశాలకు వచ్చే నిధులు, మౌళికవసతులు, విద్యార్థులకు ప్రభుత్వ పథకాల్లో అన్ని విషయాల్లో ప్రత్యక్షంగా అమ్మబడి కమిటీ పర్యవేక్షణలో పాఠశాలపై పూర్తి భాధ్యతను స్వయం సహాయక బందం అధ్యక్షురాలికి (ఎస్‌హెచ్‌జి)కి కట్టబెట్టారు. దీని వల్ల ప్రభుత్వ పాఠశాలలు ఏ మేరకు బలోపేతమవుతాయో చూడాలి మరీ.

ఉపాధ్యాయులకు, స్వయసహాయక బృందాలు సహకరిస్తాయా ?

పాఠశాలల పర్యవేక్షణ పూర్తిస్థాయిలో స్వయం సహాయక బందాలు ఎస్ హెచ్‌జికి అప్పగించడం వల్ల కొన్ని సందర్భాల్లో సమస్యలు తలెత్తే అవకాశం లేకపోలేదని పలువురు చర్చించుకుంటున్నారు.ఉన్నత విద్యను కలిగి సామాజిక సమాజ అభివద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయులకు, స్థానిక స్వయం సహాయక బందాలు, గ్రామస్తులు తదితరులు సహకరిస్తాయా అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి వేసిన కమిటీ, ఉపాధ్యాయులు ఐక్యంగా పని చేస్తేనే ప్రభుత్వం లక్ష్యం నెరవేరుతుంది. కానీ ఇందులో ఏమాత్రం రాజకీయ జోక్యం ఉన్నా విద్యా వ్యవస్థ చిన్నాభిన్నమయ్యే ప్రమాదం లేకపోలేదని విశ్లేషకులు చర్చించుకోవడం గమనార్హం.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఎస్‌హెచ్‌జీ కృషి చేయాలి
పసుల సంపత్ (గీసుగొండ మండలం)



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు గణనీయంగా తగ్గిపోయింది. మౌలిక సదుపాయాలు తగినంత లేకపోవు. ప్రస్తుతం అమ్మ కమిటీ ఏర్పాటైన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి. దీంతో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది. దీనికి స్వయం సహాయక బందాల కమిటీ ఎక్కువ కృషి ప్రయత్నం చేయాలి.

పాఠశాల అభివద్ధికి సహకారం అందించాలి : ఆకుతోట శివప్రసాద్ (ఉపాధ్యాయుడు, కురవి మండలం)



పాఠశాలల్లో ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యా యులు ఉన్నారు. అయిన ప్పటికీ విద్యార్థుల సంఖ్య తగ్గిపోయింది. అయితే స్వయ సహాయక కమి టీలు ఎక్కువగా కృషి చేసి పాఠ శాలల్లో మౌలిక వస తులు కల్పించి, విద్యార్థుల సంఖ్యను పెంచాలి. అప్పుడే ప్రభుత్వం అన్నుకున్న లక్ష్యాన్ని చేరుకుంటుంది.

నేటి నుంచి కొమ్మాల జాతర ప్రారంభం

బాలకిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ప్రభబండి



నవతెలంగాణ-గీసుగొండ

హోలీ పర్వదిదాన్ని పురస్కరించుకొని సోమవారం సాయంత్రం నుంచి కొమ్మాల జాతర అంగరంగ వైభవంగా ప్రారంభం కానుంది. సందర్శకులు భారీగా హాజరై పిల్లా పాపలతో నర్సింహస్వామికి మొక్కులు చెల్లించుకుంటారు. కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతర అంటేనే రాజకీయ ప్రభ బండ్లకు నిలువెత్తు నిదర్శనం. అయితే పార్లమెంట్ ఎన్నికల కోడ్ వల్ల పార్టీ ప్రభలకు, డీజెలకు అనుమతులు లేవని, దేవుని ప్రతిమలతో ప్రభలు కట్టుకోవచ్చుని డీసీపీ రవీందర్ ఆదేశించడంతో 25న రాత్రి నుండి ఆయా పార్టీల నాయకులు నర్సంపేట, గీసుకొండ, సంగెం, దుగ్గొండి మండలాల నుండి బయలుదేరి భారీ ఎత్తున, ట్రాక్టర్ ప్రభలు, మేకపోతుల ప్రభలు, ఎడ్ల బండ్లపై గుర్రాల ప్రభలు ఏర్పాటు చేసుకుని రావడంతో జాతరలో ప్రత్యేకత సంతరించుకుంది.

అల్లం బాలకిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ప్రభ...

కాంగ్రెస్ జిల్లా నాయకుల అల్లం బాల కిషోర్‌రెడ్డి ఆధ్వర్యంలో రూ.10లక్షలతో ప్రభబండి ఏర్పాటు చేశారు. 56 అడుగుల భారీ ప్రభబండి ఏర్పాటు చేసి 20మంది బౌన్సర్ల బందోబస్తుతో 100మంది మహిళతో కోలాటాలు, 80మంది డప్పు కళాకారులతో మునుపెన్నడూలేని విధంగా ఏర్పాటు చేశారు. ఈ బండి జాతరలో ప్రత్యేకతను సంతరించుకోబోతుంది.



ఎన్నికల హామీలు అమలు కోసం పోరాడాలి

నవతెలంగాణ-నర్సంపేట

ఎన్నికల్లో పాలకవర్గ పార్టీలు ఇచ్చిన హామీల అమలకు ప్రజా పోరాటాలు చేపడితేనే పరిష్కారమౌతాయని ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఓంకార్ భవన్‌లో సింగతి మల్లికార్జున్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ డివిజన్ కమిటీ సమావేశంలో రమేష్ ముఖ్య అతిథిగా మాట్లాడారు. మతోన్మాద, అవినీతి పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరిస్తూ వచ్చాయన్నారు. ఓట్లు, సీట్లు దక్కించుకోవడానికి అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన పార్టీలు ఆచరణలో విస్మరిస్తున్నాయన్నారు. ప్రధానిక మోడీ ప్రతి పేదోడి ఖాతాల్లో రూ.15లక్షలు జమ చేస్తామని, యేటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, కార్మిక హక్కులు రక్షిస్తామని వంటి హామీలు ఇచ్చి పూర్తిగా విస్మరించాయన్నారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని మతం పేరుతో మూఢత్వం నింపుతుందని కార్పొరేట్ శక్తులకు దాసోహమై మోడీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని విస్మరించారు. ప్రజల పక్షాన పోరాడుతూ ప్రశ్నించే గొంతుకలకు అండగా నిలిచి ఎంసీపీఐ(యు) బీఎల్‌ఎఫ్ బలరిచే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య, వంగల రాగసుధ, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, కలకొట్ల యాదగిరి, జన్ను రమేష్, దామ సాంబయ్య, గాజుల వెంటకయ్య మార్త నాగరాజు, బుడిమే సురేందర్, ఈలీసాబ్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ ఎంపీ టికెట్ మహిళలకు కేటాయించాలి

పర్వతగిరి : వరంగల్ పార్లమెంట్ టికెట్ మహిళలకు టికెట్ కేటాయిస్తే కలిసికట్టుగా పని చేస్తారని మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు వడ్లకొండ గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలే రాజు, శ్రీనగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రామారావు, అనంతారం గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవేందర్, జమాల్ పురం గ్రామ పార్టీ అధ్యక్షుడు జున్ను కనకయ్య యాదవ్ కోరారు. ఆదివారం వారు గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. పోరాటాల పురిటిగడ్డ వరంగల్ జిల్లాకు ఈసారి మహిళలకు టికెట్ కేటాయించాలని కోరారు. వరంగల్ జిల్లా పార్లమెంట్ టికెట్ మహిళలకు కేటాయించాలని మండలంలోని వడ్లకొండ గ్రామ కాంగ్రెస్ నాయకులు అధిష్టానాన్ని కోరారు.

తాడిచెర్ల యాదవ సంఘం ఎన్నిక

మల్హర్‌రావు : తాడిచెర్లలో ఆదివారం యాదవులు సమావేశాన్ని నిర్వహించి నూతన సంఘాన్ని ఎన్నుకొన్నారు. అఖిల భారత యాదవ మహాసభ నూతన కమిటీ అధ్యక్షుగా బొంతల రమేష్ యాదవ్, ఉపాధ్యక్షుగా పన్నాల రాజయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా రాగం రమేష్ యాదవ్ ,సహాయ కార్యదర్శిగా సింగనావేన రాజు యాదవ్,కోశాధికారిగా బొంతల కుమార్ యాదవ్. యూత్ అధ్యక్షుడుగా రాగం సతీష్ యాదవ్,ఉపాధ్యక్షుడుగా నీలం సతీష్ యాదవ్,ప్రధాన కార్యదర్శిగా కురాకుల సుమన్ యాదవ్,కోశాధికారిగా గాధనవెన సాగర్ యాదవ్ తోపాటు పదిమంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో కాటారం డివిజన్ మాజీ అధ్యక్షుడు ఆత్మకూరి స్వామి యాదవ్, బోయిని రాజయ్య యాదవ్ ,యాదండ్ల రామయ్య యాదవ్ కొడారి బాపు యాదవ్, చింతల కుమార్ యాదవ్, మొగిలి రాజ్ కుమార్ యాదవ్,రాగం కుమార్ యాదవ్,ఐలయ్య యాదవ్ పాల్గొన్నారు.

ఆటలతో పిల్లలకు మానసికోల్లాసం



అబాకస్, చెస్ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-నర్సంపేట

ఆటల ద్వారా పిల్లల్లో మానసిక ఉల్లాసం కలుగజేస్తుందని యునెస్కో ఉపాధ్యక్షులు గోక రామస్వామి, విజ్‌డమ్ హైస్కూల్ డైరెక్టర్ ఎస్‌డీ.జావెద్ అన్నారు. ఆదివారం లీడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అబాకస్, చెస్ పోటీలు ముగిసాయి. విజేతలకు బహుమతుల ప్రధానోత్సవంలో ముఖ్య అతిథిగా వారు మాట్లాడుతూ శారీరక శ్రమ లేకపోవడం ఆటల పట్ల నిర్లక్ష్యం చేయడం వల్ల పిల్లల్లో మానసిక ఉల్లాసం లేకుండా పోతుందన్నారు. మొబైల్ ఫోన్‌లతో ఆడడం తగ్గించి పిల్లలను క్రీడల పట్ల ఆసక్తి చేపేలా ప్రోత్సహించించాలని సూచించారు. మూడు దశలలో నిర్వహించిన అబాకస్, రెండు దశల్లో నిర్వహించిన చెస్ విజేతలు అర్బాజ్, తౌసిఫ్ అలీ, ప్రణవ్య అర్మాన్‌పాలు లకు, మూడు దశల అబాకస్ పోటీల్లో అశ్విత, వర్షిత, మనస్విని, దేవాన్ష్, వరునిక, సాయి తన్వి, సరయు, అల్వినాకుల్సం, అదీనా జైనబ్, సాయి ఆధ్యలకు బహు మతులను అందజేశారు.ఈ కార్య క్రమంలో విజ్‌డమ్ స్కూల్ డైరెక్టర్ జావెద్, లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవి కుమార్, నిర్వాకురాలు శోభారాణి, హరీష పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిక



నవతెలంగాణ-సంగెం

అసెంబ్లీ ఎన్నికల అనంతరం మండలంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. కుంటపల్లి గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆది వారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు చో ల్లేటి మాధవరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సమ క్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఎలుగోయ లింగయ్య, జున్న దేవేందర్, గోపతి మల్లయ్య, పెంతలసంపత్, ఎరుకల కుమా రస్వామి, ఎరుకలశంకర్, లింగం, పెంతల మోహన్, కద్దురి కుమారస్వామి, గోనెకొమురయ్య, వీరితో పాటు దాదాపు 50మంది పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు గుమ్మడి హరిబాబు, అచ్చునాగరాజు, జున్న కొమురుమల్లు, గ్రామ అధ్యక్షులు పెంతల ప్రతాప్, నాయకులు జున్న యాకయ్య, జున్నరమేష్, జక్క శ్రీనివాస్, కావటిరాజు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధన దిశగా కృషి చేయాలి

-మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రహసిత్

నవతెలంగాణ-వేలేరు

విద్యార్థులు తమ అభిరుచులకు అనుగుణంగా లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని అవి సాధించేదిశగా కషి చేయాలని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రహసిత్ అన్నారు. పీఎంశ్రీ పథకానికి ఎంపికైన పాఠశాలలో నిర్వహించే కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో భాగంగా వేలేరు గురుకుల పాఠశాల, కళాశాలలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ ప్రహసిత్ పాల్గొని మాట్లాడారు. వివిధ పోటీ పరీక్షలలో రాణించాలంటే పాఠ్యాంశ జ్ఞానంతో పాటు భావవ్యక్తీకరణ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. పరీక్షలంటే భయం వీడనాడాలన్నారు. ఒత్తిడితో కాకుండా ఇష్టంగా చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. అబ్దుల్ కలాం చెప్పినట్లు



విద్యార్థులు కలలు కనడమే కాదు, వాటిని సాకారం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ అజయ్ కుమార్, సీనియర్ టీచర్ కేఎస్ వీ రాజగోపాల్, పాఠశాల కెరీర్ అండ్ గైడెన్స్ ఇంచార్జ్ ఆర్ శారద,విద్యార్థులు పాల్గొన్నారు.

హోలీ సంబురాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని ప్రజలు హెూలీ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ క్రాంతికుమార్ సూచించారు. యువకులు, పిల్లలు చెరువుల్లో బావుల్లోకి ఈతకు వెళ్ళొద్దని, ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్డుపై, హెూలీ పండుగ జరుకొవద్దన్నారు. మద్యం సేవించి వాహనాలు నడప కూడదని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐ క్రాంతి కుమార్ మండల ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.

ఎల్కతుర్తి : మండలంలోని ప్రజలందరూ హోలీ సంబురాల్లో అప్రమత్తంగా ఉండి ఎలాంటి ప్రమాదాలకు చోటు లేకుండా రంగులు చల్లుకోవాలని ఎస్సై గోదారి రాజ్‌కుమార్ సూచించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ యువత చెరువులు, కుంటలు, ఎస్సారెస్పీ కాల్వల్లో ఈతకు వెళ్లకూడదని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలపై జాగ్రత వహించాలన్నారు. సహజ సిద్ధమైన రంగులు వాడుకోవాలని కోరారు. కెమికల్స్ కలిపిన రంగులను వాడటం వలన అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు.

శాయంపేట : హోలీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆదివారం అయన విలేకరులతో మాట్లాడారు. హోలీ పండుగను ఎలాంటి గొడవలకి తావు ఇవ్వకుండా ప్రశాంతత వాతావరణంలో జరుపుకోవాలని, యువకులు మద్యం సేవించి బావుల, చెరువుల వద్దకు వెళ్ళవద్దని సూచించారు.



'ఏకశిల'లో సహజ రంగుల హోలీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

చల్లగాలులు వేడెక్కే వేళ ఫాల్గుణ పౌర్ణమి రోజు వసంతుడికి ఆహ్వానం పలుకుతూ, జరుపుకునే రంగుల పండుగ హోలీ పండుగకు స్వాగతం పలుకుతూ కేయూసీ రోడ్‌లోని ఏకశిల హైస్కూల్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు సహజ రంగులతో హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరీ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రకతిలో అందాలన్నీ ఆవిష్కరించే వసంత ఋతువు ప్రవేశించిన తర్వాత జరుపుకునే తొలిపండుగ హోలీ పండుగ అన్నారు. భారతదేశంలో ముఖ్యమైన పండుగలలో ఒక్కటైన రంగుల పండుగ హెూలీ చిన్నా, పెద్దా తారతమ్యం లేకుండా జరుపుకునే పండుగ అని, కత్రిమ రంగులలో వాడే కెమికల్స్ వల్ల కళ్ళు దెబ్బ తింటాయని, చర్మ వ్యాధులు కూడా వస్తాయని కావున విద్యార్థులు, ప్రతిఒక్కరు ప్రకతిలో లభించే వివిధ పూల ద్వారా తయారు చేసిన సహజ రంగులతో హెూలీని జరుపుకోవాలని సూచిస్తూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి ఉపాధ్యాయులు స్వప్న, కల్పన, స్వాతి, జ్యోతి, సుమలత, మమత, వేణుగోపాల స్వామి పాల్గొన్నారు.



మట్టిని అక్రమంగా తోడుతున్న జేసీబీ సీజ్

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని వసంతపూర్ గ్రామ శివారులోని పెద్దమ్మకుంట చెరువులో అక్రమంగా మట్టిని తోడుతున్న జేసీబీని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై ప్రమోద్‌కుమార్ తెలిపారు. అనుమతులు లేకుండా జేసీబీతో చెరువు మట్టిని తోడుతున్నారని పక్కా సమాచారం మేరకు ఆదివారం సంఘటనా స్థలానికి వెళ్లగా జేసీబీతో మట్టిని తీస్తుండగా పోలీసుస్టేషన్‌కు తరలించి సీజ్ చేసి తహసీల్దార్‌కు అప్పగించినట్టు ఎస్సై ప్రమోద్‌కుమార్ తెలిపారు. మైనింగ్, రెవెన్యూ అధికారుల నుండి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.



ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-దామెర

దామెర మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఆదివారం గజ్జి ప్రదీప్ మాదిగ విస్తతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి మాదిగ పాల్గొని మాట్లాడారు. మాదిగల ఏబిసిడి వర్గీకరణ లక్ష్యసాధన కోసం జరుగుతున్న పోరాటం అంతిమ దశకు చేరుకుందని, అతి త్వరలోనే మందకష్ణ మాదిగ ఆధ్వర్యంలో రిజర్వేషన్ల ఫలితాలు అందుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ రిజర్వేషన్ స్థానాల్లో మాదిగలకు ఇవ్వకుండా ఇతర కులాలకు ఇస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ స్థానానికి ఎస్సీ మాదిగలకు కేటాయించాలని ఆయన కోరారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు గజ్జి మధుకర్ మాదిగ, అధికార ప్రతినిధి సిలువేరు సూర్య కిరణ్ మాదిగ, ఉపాధ్యక్షులు వడ్డేపల్లి సాగర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గజ్జి ప్రదీప్ మాదిగ, వడ్డేపల్లి రాజేష్ మాదిగ ,సహాయ కార్యదర్శి వడ్డేపల్లి రఘుపతి మాదిగ, బుర్ర రాజశేఖర్ మాదిగ , ప్రచార కార్యదర్శి వడ్డేపల్లి పవన్ మాదిగ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రవికుమార్ మాదిగ, ఈసంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

సప్తవర్ణాల రంగుల కేళి హోలీ

రసాయన రంగులతో ప్రమాదకరం
సహజ సిద్ధ రంగులతో ఆనందకరం

నవతెలంగాణ-శాయంపేట

హిందూ సంస్కతి సాంప్రదాయాలకు నిలువెత్తు సంబరం హెూలీ పండగ. ఈ పండుగను పిల్లల నుంచి మొదలుకొని పెద్దల వరకు జరుపుకునే ప్రకతి సిద్ధమైన రంగుల వేడుక. పట్టణ ప్రాంతాలతో పాటు పల్లె ప్రాంతాలలో సహజ సిద్ధమైన రంగులు కలిపిన రంగు నీళ్లను చల్లుకుంటూ డీజే పాటల మధ్య నత్యాలు చేస్తూ తన్మయత్వాన్ని పొందుతుంటారు. సూర్యోదయాని కంటే ముందే నిద్ర లేచి తమ దగ్గర సమకూర్చుకున్న వివిధ రకాల రంగులు చల్లుతూ స్నేహితులతో సంబరాలను పంచుకుంటారు. రంగుల విక్రయాలు చేసే వ్యాపారులు హెూలీ పండగను వ్యాపారం చేసుకుంటూ రసాయనిక రంగులను విక్రయిస్తుంటారు. చిన్న పిల్లల కోరికను కాదనకుండా తల్లిదండ్రులు పలు రకాల రంగులను కొనుగోలు చేస్తుంటారు. అందులో ప్రమాదకర రసాయనాలు ఉన్నాయన్న విషయాన్ని గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే రసాయన రంగులకంటే సహజరంగులను ఉపయోగించే విధంగా తల్లి తండ్రులు శ్రద్ధ కనపరచాలి. హెూలీ సంబరాలలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పూలు, ఆకులతో రంగులను తయారు చేసుకుంటే ఆరోగ్యానికి మంచిది. లేదంటే ప్రమాదాలను కొని తెచుకున్న వాళ్ళం అవుతున్నాం. ఉమ్మడి జిల్లాలో పలు ప్రాంతాలలో మార్వాడీలు, గుజరాతీలు ఈ



పండుగను కన్నుల పండుగగా జరుపుకుంటారు. దైవ పూజలు నిర్వహించి రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటారు. వీటితో పాటు కోలాటాలు ఆడుతూ నత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకుంటారు. ఈ పండగను పురస్కరించుకొని శ్రీకష్ణుని ఆలయాలు సందడిగా భక్తి పారవశంతో నిండుకుంటాయి.

యువత జోరు...

ఉమ్మడి జిల్లాలో పలు పట్టణాల్లో యువకులు బైకులపై వెళతూ పాదచారులతో పాటు వాహన చోదకులపై రంగుల చల్లుతుంటారు. దీని వల్ల ఖరీదైన వస్త్రాలు పాడుకావడం, పైగా గొడవలకు దారి తీస్తుంది. ఈ విషయంలో ఒకరికొకరు సమన్వయంతో ఉండాలి. లేదంటే పలువురిని ఆవేదనకు గురి చేసిన వారవుతారు. స్నేహితులు, బంధువులు రంగులు చల్లుకుంటే ఎవరు తప్పుపట్టరు. రోడ్లపై వెళ్లేవారిపై రంగులతో విన్యాసాలు చేయకుండా నిరోధించాలి. పోలీసులు ముందుగా యువతలో అవగాహన కల్పించాలి.

హోలీ వేడుకల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

చర్మానికి రంగులు అంటుకోకుండా ఆవాల నూనె గాని, పెట్రోలియం జల్లిని శరీరానికి బాగా పట్టించాలి. కండ్లల్లో రంగులు పడకుండా కంటి అద్దాలను ధరించాలి. పొడవాటి చేతులు ఉన్న దుస్తులనే ధరించడం వల్ల శరీరానికి రక్షణ కవచంగా ఉంటుంది. మొటిమలు ఉన్నవారు రంగులు ముఖంపై పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే ఈ సమస్య మరింత ఝటిలమై సమస్యలు ఉత్పన్నమైయ్యే ప్రమాదం ఉంది. హోలీ ఆడిన వెంటనే చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. లేదంటే చేతివేళ్ల గోర్ల సందుల్లో ఇరుక్కుని రంగులు శరీరంలోకి ప్రవేశించే అవకాశం ఉంది. హోలీ క్రీడల్లో మన ఆనందం ఇంకొకరికి ఆవేదన కలిగించకుండా స్వేచ్ఛగా స్నేహితులతో సంబరాలను జరుపుకోవాలి.

రసాయన రంగులతో ప్రమాదం

రసాయన రంగుల్లో పాదరసం, సిలికా, మైకా, సీసం వంటి పలు రకాల రసాయనాలు ఉంటాయి. కాబట్టి చర్మానికి, కండ్లకు శ్వాస సంబంధ సమస్యలకు కారణమవుతాయి. వాటర్ గన్, వాటర్ బెలూన్లతో హెూలీ ఆడడం వల్ల చెవిలోకి రంగు నీరు వెళ్లి దురద, చెవి నొప్పి కలుగుతుంది. చెవి లోపల ఉన్న పొర దెబ్బతిని చెవిపోటు కలిగే అవకాశాలు ఉంటాయి. పొడి రంగులను చల్లినప్పుడు అవి గాల్లో కలిసిపోయి నోట్లోకి పోయి శ్వాసకోశ సమస్యలు తలెత్తుతాయి. మనం పీల్చే గాలి ద్వారా రంగులు ఊపిరితిత్తుల్లోకి ప్రవేశించి దీర్ఘకాలిక సమస్యలు తలెత్తుతాయి. దీని ద్వారా అస్తమా, ఎలర్జీ కలుగుతుంది, సింథటిక్ రంగులను వాడటం వల్ల జలుబు, అలర్జీ కలుగుతాయి, దురద, మంట నొప్పి కలుగుతుంది.

ప్రయివేట్ లెక్చరర్ల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాస్ గౌడ్

ఇంటర్ బోర్డ్ అధికారులకు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

ఇంటర్ పేపర్ వాల్యూవేషన్‌కు వచ్చిన ప్రయివేట్ లెక్చరర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంటర్ పేపర్ వాల్యూవేషన్‌కు హాజరయ్యే ప్రైవేట్ లెక్చరర్స్ సమస్యలు పరిష్కరించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా పేపర్ వాల్యూయేషన్ క్యాంప్ ఆఫీసర్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం పులి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పేపర్ వాల్యూయేషన్కు హాజరయ్యే ప్రైవేట్ లెక్చరర్లకు వాల్యుయేషన్ అయిపోగానే గత మాదిరిగానే రెమ్యూనరేషన్ అందించాలని అన్నారు. గతేడాది 20శాతం కట్ చేశారు వాటిని కూడా ఈ సంవత్సరం కలిపి అందించాలని కోరారు. హెూలీ సందర్భంగా సెలవు ప్రకటించడంతోపాటు ప్రతి ప్రయివేట్ అధ్యాపకుడికి ప్రభుత్వం ద్వారా ఐడీ కార్డ్ అందజేసి10 లక్షల జీవిత భీమా ఇవ్వాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16 సెంటర్లలో



ఇంటర్మీడియట్ మూల్యాంకనం చేయడం జరుగుతుందని సీనియార్టీని అతిక్రమించి క్యాంపులో డ్యూటీలు ఇస్తున్నారని, దాదాపు 10నుంచి 20సంవత్సరాల అనుభవం కలిగిన ప్రైవేట్,గెస్ట్ అధ్యాపకులకు క్యాంపులో ఏ ఈ లు గానే తప్ప, సిఈలుగా పై స్థాయి విధులలో పనిచేసే అవకాశం కల్పించకుండా అణచి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పై స్థాయి విధులలో పని చేసే కొంతమంది అధ్యాపకులకు పార్లమెంట్ ఎన్నికల డ్యూటీలు పడినప్పటికీ అక్కడ ఆ డ్యూటీ, మళ్ళీ క్యాంపులో కూడా తమ విధులు చేస్తు నిబంధనలకు విరుద్ధంగా ఓకే సారి డబుల్ డ్యూటీలు చేస్తూన్నారని ఆరోపించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంజూరైన వరంగల్ జిల్లా కేంద్రంలోని ఆర్జెడి ఆఫీసును ఒక పై స్థాయి అధికారి తన స్వలాభం కోసం హైదరాబాదుకు తరలించే కుట్ర చేస్తున్నారని ఇప్పటికైనా రాజకీయ నాయకులు అధికారులు స్పందించి వరంగల్లోనే ఆర్జెడి ఆఫీస్ కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్యాట శ్రీనివాస్ , హన్మకొండ జిల్లా అధ్యక్షులు మందపురం సతీష్, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ జిల్లాల అధ్యక్షులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జీఎస్ఆర్ సమక్షంలో మండలంలోని కాట్రపల్లి మాజీ ఎంపీటీసీ తరాల సౌందర్య రాజమౌళి, మాజీ వార్డు సభ్యులు తరాల పెద్ద మొగిలి, నాయకులు బిక్షపతి, వీరన్న, ఆరె స్వామి, రాజులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వాంకుడోత్ జగన్, నరసయ్య పాల్గొన్నారు.



మట్టల పండుగ వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చ్ ఆధ్వర్యంలో ఆదివారం మట్టల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా క్రైస్తవ భక్తి గీతాలు ఆలపిస్తూ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ డి. అనిల్ కుమార్ మాట్లాడుతూ క్రీస్తుశకం 30వ శతాబ్దంలో యేసు క్రీస్తు యెరూషలేము పట్టణంను ప్రవేశించిన దినమును పురస్కరించుకొని ఈ కార్యక్రమమును నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవళిక, చర్చ్ అధికారులు పాల్, బాబు, మోహన్, పాపయ్య, ఉమెన్స్ సెక్రెటరీ స్వరూప, డిసిసి మెంబర్ మనిమాల క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

11వ వేజ్ బోర్డు ప్రకారం పెన్షన్స్ ఇవ్వాలి

- సింగరేణి రిటైర్డు కార్మికులందరికీ పీపీవో కాపీలను అందించాలి

- సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సమ్మయ్య

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి రిటైర్డ్ కార్మికులందరికీ 11వ వేజ్ బోర్డ్ కొత్త బేసిక్ ప్రకారం పెన్షన్స్, రివైజ్డ్ పెన్షన్ ఆర్డర్(పీపీఓ) కాపీలు ఇవ్వాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి ఏరియా అధ్యక్షులు గుండేటి సమ్మయ్య డిమాండ్ చేశారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆయన ఆ సంఘం ప్రధాన కార్యదర్శి గిట్ల రాజిరెడ్డి తో కలిసి విలేఖరులతో మాట్లాడుతూ సింగరేణి సంస్థలో 11వ వేస్ బోర్డ్ లో దిగిపోయిన విశ్రాంత ఉద్యోగు లు రివైజ్డ్ పెన్షన్ కొరకు అప్లికేషన్ పెట్టుకోవాలని ప్రకటన వెలువరించడంతో విశ్రాంత కార్మికులు తమ, జీవిత



భాగస్వామి ఆధార్ కార్డులు, పెన్షన్ తీసుకునే బ్యాంక్ (ఫార్మర్ సర్వేవల్ మోడ్) జిరాక్స్ కాపీలు, భార్య భర్తలు కలిసి దిగిన ఫోటోలు , పెన్షన్ ఆర్డర్ జిరాక్స్ కాపీలను సుదీర్ఘ ప్రాంతాల నుండి వచ్చి వారు పని చేసిన గనులలో సంక్షేమ అధికారులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గత ఆరు నెలల నుండి సవరించిన పెన్షన్ కొరకు విశ్రాంత కార్మికులు ఎదురుచూస్తున్న నేపథ్యంలో రివైజ్డ్ పెన్షన్ కి అప్లై చేసుకున్న కార్మికుల దరఖాస్తులు సగం మాత్రమే సీఎం పీఎఫ్ కార్యాలయానికి చేరాయని, మిగతావి పెండింగ్లో ఉన్నట్లు , సీఎం పీఎఫ్ కార్యాలయానికి చేరిన దరఖాస్తులకు మాత్రమే రివైజ్డ్ పెన్షన్ ఆర్డర్స్ వచ్చినట్లు పేర్కొన్నారు. ఇంకా చాలా చోట్ల పని దిగిపోయిన విశ్రాంత కార్మికుల రివైజ్డ్ పెన్షన్ కొరకు పెట్టిన దరఖాస్తు పత్రాలను పంపడంలో చాలా జాప్యం జరుగుతుందని , వెంటనే అధికారులు చొరవ తీసుకొని దరఖాస్తులను సీఎం పిఎఫ్ కార్యాలయానికి పంపాలని, కార్యానికి పంపాలని, సీఎం పిఎఫ్ ఆఫీస్ కు చేరిన పత్రాలను పరిశీలించి వెంటనే పాత వారి రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్లు జారీ చేయాలని కోరారు. 11వ వేజ్ బోర్డులో పెరిగిన జీతాలను అనుసరించి లెక్కలు సరిచేసి పెన్షన్ పేమెంట్ ఆర్డర్ జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు.



బాధిత కుటుంబానికి సాయం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని గోపాల్‌పూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన జూపాక సెట్రిక్ కుటుంబ సభ్యులను తంగళ్లపల్లి రమేష్ పరామర్శించారు. అనంతరం 50కిలోల బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెండ్యాల తిరుపతి, తాళ్ల తిరుపతి, ఉట్కూరి రవీందర్, పోగుల హైజాక్, చిలుముల వినోద్ కుమార్, అల్లకొండ మధు, రాకేష్ రోషన్, తదితరులు పాల్గొన్నారు.

అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమించాలి

డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-వాజేడు

బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా, దేశ స్వాతంత్రం కొరకు పోరాడి ప్రాణాలను అర్పించిన విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల పోరాట స్ఫూర్తితో, అసమానతలు లేని సమాజం కొరకు యువత ఉద్యమించాలని, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, భారత ప్రజాతంత్ర యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బొచ్చ సంజీవ్ అన్నారు. భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో వాజేడు మండల కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి బి రెడ్డి సాంబశివ,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బచ్చు సంజీవ్ మాట్లాడుతూ,భారతదేశ విముక్తి కొరకు 23 ఏళ్ల వయసులోనే ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు గొప్ప విప్లవ వీరులని వారి పోరాట స్ఫూర్తితో సమాజం లో జరుగుతున్న అన్యాయాలు,అక్రమాలు,



అవినీతి అంతం,మతోన్మాదానికి వ్యతిరేకంగా నేటి విద్యార్థులు, యువత ఉద్యమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి పూనెం కష్ణ బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొప్పుల రఘుపతి, బచ్చల కష్ణ బాబు, గుగ్గిళ్ళ దేవయ్య,తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు కురుసం ప్రవీణ్, సంతోష్, సౌమ్య ఆదినారాయణ అనంత్ తదితరులు పాల్గొన్నారు.

'కారు' దిగి కాంగ్రెస్‌లోకి మాజీ సర్పంచ్‌లు..?

నవతెలంగాణ-కొడకండ్ల

2023 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి బీఆర్ఎస్ పార్టీ ఘోరంగా ఓటమి పాలు కావడంతో పాలకుర్తి నియోజకవర్గంలోని చోటా మోటా నాయకులు బీఆర్ఎస్‌కి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన విషయం విధితమే. ఆ పరిణామాలతో కొడకండ్ల మండలంలో 21 గ్రామపంచాయతీ మాజీ సర్పంచుల్లో 18 మంది మాజీ సర్పంచులు మరి కొంతమంది ఎంపీటీసీలు కారు వదిలి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. దీంతో కొడకండ్ల మండలంలో కారు ఖాళీ అవుతుందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. వీరంతా రాష్ట్రంలో కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డిల సమక్షంలో కారు దిగి కాంగ్రెస్‌లో చేరుతున్నారనే విమర్శలు బహిరంగనే వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా వీరంతా ఈ నెలాఖరులోగా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. వీరి చేరికతో కాంగ్రెస్‌కి మంచి జరుగుతుందా..? చెడుకు దారితీస్తుందా..? అని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు..!

ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా ఫ్లెక్సీలు

నవతెలంగాణ-బచ్చన్నపేట



నిబంధనలను బేకాతరు చేస్తూ వివిధ కాలనీల్లో ఫ్లెక్సీలు నెలకొల్పి ఎలక్షన్ కోడ్‌ను సైతం అధికారులు నిలువరించడంలో విఫలమయ్యారని చెప్పవచ్చు. మండల కేంద్రంలోని ఎస్సార్ బంకు ముందు ముత్తిరెడ్డి కాలనీ పేరుతో ఫ్లెక్సీ ఉన్నప్పటికీ అధికారులకు కనబడక తొలగించక పోవడం శోచనీయం. ఇప్పటికే అట్టి భూమిలో పలు కేసులు నడుస్తున్నప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ప్రజలు అసహనానికి గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు అట్టి బోర్డును తొలగించాలని పలువురు కోరుతున్నారు.



రైతు డబ్బులను తిరిగి చెల్లించాలి

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది చేతివాటంతోనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడని వెంటనే అతని దగ్గర తీసుకున్న డబ్బులను తిరిగి చెల్లించాలని లేదంటే తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మృతుని కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణితో రైతులకు అన్ని విధాలుగా పని కొస్తున్నప్పటికీ కొందరు అధికారుల చేతివాటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకుండా అధికారుల అత్యుత్సాహంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి సంబంధిత అధికారులను సస్పెండ్ చేసి రైతుకు రావలసిన డబ్బులను వెంటనే ఇప్పించాలని కోరారు. వీరి వెంట మాజీ సర్పంచులు గంగం సతీష్ రెడ్డి, నాయకులు చల్లా శ్రీనివాస్ రెడ్డి, ఇర్రి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బొమ్మకుర్ రిజర్వాయర్ నింపాలి

- డీసీసీ జనగామ కార్యదర్శి నరసింహారెడ్డి

నవతెలంగాణ-నర్మెట్ట

బొమ్మకుర్ రిజర్వాయర్ నింపాలని డీసీసీ జనగామ కార్యదర్శి గంగా నరసింహారెడ్డి అన్నారు. నర్మెట్ట మండలంలోని బొమ్మకుర్ డ్యామ్‌ను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా గంగ నరసింహారెడ్డి ఏఈకి ఫోన్ చేసి రైతుల సమస్యలు చెప్పడంతో వెల్దండ, కన్నెబోయిన గూడెం డ్యామ్‌లో నీరు నింపాలని, ఏఈ సకాలంలో స్పందించి నీటిని అందిచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్మెట గ్రామశాఖ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ముక్కెర రాజేష్ యాదవ్, హనుమంతపురం గ్రామ శాఖ కాల్వ అశోక్, వల్లాల లక్ష్మయ్య, బొమ్మపూర్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆంగోత్ రవి నాయక్, నర్మెట్ట యూత్ ప్రెసిడెంట్ పల్లె ప్రభుదాస్, శివరాత్రి మహేష్, బొమ్మకూరు యూత్ ప్రెసిడెంట్ శ్రావణ్ కుమార్ నాయక్, కన్నెబోయిన శ్రీనివాస్, మంద సంపత్, మారబోయిన రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులుగా చంద్రయ్య

నవతెలంగాణ-నర్మెట్ట

టీ ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులుగా గజ్జెల్లి చంద్రయ్య ఏకగ్రవంగా ఎన్నికైనట్లు నియోజకవర్గ ఇంచార్జి వీరట ప్రభాకర్ మాదిగ, పాలకుర్తి నియోజకవర్గ మేడ స్వామి మాదిగలు నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా చంద్రయ్య మట్లాడుతూ మాదిగల హక్కుల కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బావండ్ల భాస్కర్, లింగాల ప్రశాంత్, కొలపురి అంజయ్య, సుమన్, రవి పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని మీదికొండ గ్రామానికి చెందిన జోగు కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పొదల రాజు తనవంతుగా సాయంగా మృతుడి కుటుంబానికి 2వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు 50 కిలోల బియ్యంను అందించి చేయూతను అందించారు. రాబోయే రోజుల్లో గ్రామంలో మరణించిన ప్రతీ నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం సహకారంఅందిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులుపొదల గట్టయ్య, వెంకటయ్య, పాపయ్య, రాజు ప్రవీణ్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

రమణీయంగా శివపార్వతుల కళ్యాణం..

నవతెలంగాణ-మరిపెడ



మండలంలోని భూక్యాతండా శివారులోని మల్లికార్జున స్వామి ఆలయంలో శివ పార్వతుల కళ్యాణం మహోత్సవం ఆదివారం కన్నుల పండువగా నిర్వహించారు. మాఘ శుద్ధ పూర్ణిమ హోళీ పర్వదినం సందర్భంగా శివ పార్వతుల కళ్యాణం నిర్వహించడం విశేషం. వేకువ జామునే ఆలయ ధర్మకర్త రామడుగు అచ్చుతరావు దంపతులు శివునికి పంచామృతాలతో అభిషేకించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం శివ పార్వతుల కళ్యాణం నిర్వహించగా, స్థానికులు గ్రామస్తులు, భక్తులు హాజరయ్యారు.

ఠాకూర్ లక్ష్మణ్ సింగ్ సీలింగ్ భూముల్లో...

సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి

అక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల శివారులో గల ఠాకూర్ లక్ష్మణ్ సింగ్ అక్రమ సీలింగ్ భూములను సుమారు 164 ఎకరాలను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని, 193, 198 సర్వే నెంబర్లలో అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని నెల్లుట్ల శివారులో ఠాకూర్ లక్ష్మణ్ సింగ్ అక్రమ సీలింగ్ భూముల్లో సర్వేనెంబర్ 193, 198ల్లో భూకబ్జాదారులు అక్రమంగా నిర్మాణాలు చేపడుతుంటే ప్రభుత్వం రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం సరైంది కాదన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలను సందర్శించి అక్రమంగా చదును చేస్తున్న జెసిబిని అడ్డుకొని పంపించడం జరిగింది. ఈ విషయాన్ని సంబంధిత తహసిల్దార్‌కి సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఫోను ద్వారా సమాచారం తెలుపగా అక్రమనిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కనకా రెడ్డి మాట్లాడుతూ లక్ష్మణ్ సింగ్ కుటుంబం దేశంలో భూ సీలింగ్ చట్టం వచ్చినప్పుడు ప్రభుత్వానికి తప్పుడు లెక్కలు చూపించి వాగు పోతుందని పశువుల కొట్టాలు ఉన్నాయని రెండు సర్వే నెంబర్లు రికార్డులు చూపించకుండా సీలింగ్ నుండి పొందడం కోసం అక్రమాలకు పాల్పడి చట్ట విరుద్ధంగా వారి కుటుంబం అమ్ముకొని అక్రమాలకు పాల్పడుతున్నారు. ఈ విషయంలో భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని సీపీఎం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించడంతో పాటు గతంలో గుడిసెలు వేయడం జరిగింది. భూమికి సంబంధించి హైకోర్టులో సీపీఎం థర్డ్ పార్టీగా కేసు వేయడం జరిగింది. అయినప్పటికీ జిల్లాలో కొంతమంది అధికారులను ఉపయోగించుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమాలకు పాల్పడుతూ అక్రమ నిర్మాణాలు చేస్తూ కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. సీపీఎం గతంలో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా తూతూ మంత్రంగా కొన్ని నిర్మాణాలు తీసేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే



స్పందించి అక్రమ నిర్మాణాలు జరగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి గుడిసెలు వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజేందర్, సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, ఎండి దస్తగిరి, మండల బాధ్యులు తూటి దేవదానం, నాయకులు బాల్నే వెంకటమల్లయ్య, లగ్గాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో బచ్చన్నపేట..!

- పదేళ్ల బీఆర్ఎస్ హయంలో అభివృద్ధి శూన్యం
- నేడు నేతల మధ్య ఐక్యతా లోపం

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రం గత 73 సంవత్సరాల నుండి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. గత10 సంవత్సరాలు పాలించి గొప్పగా చెప్పుకునే బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో ప్రతి ఆదివారం జరుగుతున్న సంతలో ఆడపడుచులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ ఒక్క సులాబ్ కాంప్లెక్స్ నెలకొల్పడంలో విఫలమయ్యారని చెప్పుకోవచ్చు. ఈ మధ్యనే జరిగిన ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు నేనంటే నేను ముందుండి చౌరస్తాలో సులాబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసే బాధ్యత మాది అని గొప్పలు చెప్పుకొని ఓట్లు దండుకొని గెలిచిన సందర్భాలు ఉన్నాయి. అయినప్పటికీ మండల కేంద్రంలో సులాబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడంలో స్థానిక నాయకులు, అలాగే గెలుపొందిన ప్రజాప్రతినిధులు వారి వ్యక్తిగత స్వలాభం కోసమే ఇక్కడి ప్రజలకు హామీ ఇచ్చినట్లు అర్థమవుతుంది. గతంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో జీవనోపాధి కొరకు నెలకొల్పుకున్న షెడ్డు సైతం తొలగించి ఆ కుటుంబాన్ని రోడ్డు పాలు చేశారు. ఆప్రాంతంలో సులాభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడంతో ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుందని అప్పటి పాలకులు చెప్పి నెలకొల్పక పోవడంతో నేతల వైఫల్యం ఎంత ఉందో చూడవచ్చు. ఒకరిద్దరి స్వలాభం కోసం మండల ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా చూడాలని పలువురు నాయకులు చూస్తున్నారని ప్రజలు భావిస్తున్నారు.

కానరాని పరిశుభ్రత....

మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయం దగ్గరగా జాతీయ రహదారి ప్రక్కనే అధికారుల వైఫల్యం కళ్లకు కట్టినట్టుగా కనబడుతుంది. ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యంతో నిత్యం మార్కండేయ గుడికి పక్కన చెత్తా చెదారంతో నిండి కుళ్ళి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యం గ్రామపంచాయతీ ద్వారా సేకరించాల్సిన చెత్తను సేకరించడంలో విఫలమయ్యారని చెప్పవచ్చు. అధికారుల నిర్లక్ష్యం వల్ల అక్కడి కాలనీలవాసులు మార్కండేయ గుడి ఆవరణలో చెత్తాచెదారాన్ని వేయడంతో జాతీయ రహదారి గుండా వెళ్లే వాహన చోదకులు సైతం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. 2023లో జనగామ నియోజకవర్గం నుండి పోటీ చేసిన పల్లా రాజేశ్వర్ రెడ్డి బచ్చన్నపేట ఎన్నికల ప్రచారంలో వేలా మంది ప్రజలకు ప్రధాన కూడలిలో తాను చేపట్టే హామీల గురించి శ్వేత పత్రం ద్వారా చెప్పుకొచ్చారు. అందులోముఖ్యంగా నేను గెలవగానే ప్రస్తుతం ఉన్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ బాగు చేయడానికి అధికారులతో మాట్లాడుతానని అలాగే ఇక్కడే ఒక సులాబ్ కాంప్లెక్స్‌ను తన సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని. అనంతరం ఎటు రెండు కిలోమీటర్ల వరకు తన ఎమ్మెల్యే నిధులతో డివైడర్‌తో రోడ్డును వెడల్పు, అలాగే మండల కేంద్రానికి ఒక అంబులెన్స్ కూడా తన సొంత నిధులతో ఇస్తానని చెప్పి ఇప్పటి వరకు మోక్షం లేకపోవడంతో ఇక్కడి ప్రజలకు ఇచ్చిన హామీ తుంగలో తొక్కినట్లు అయిందని ఇక్కడి ప్రజలు భావిస్తున్నారు. తాము ఎన్నుకున్న నాయకుడు ఇంత మోసగాడని తెలియక ఓట్లు వేశామని, గత ఎన్నికల్లో ఎమ్మెల్యే పళ్ల రాజేశ్వర్ రెడ్డి ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు నెరవేర్చలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఇబ్బందులు పడుతున్న మహిళలు : వల్లకాటి జగన్



మండల కేంద్రంలో సులాబ్ కాంప్లెక్స్ లేక పోవడంతో నిత్యం ప్రయాణాలు చేసే మహిళలు, అలాగే ప్రతి ఆదివారం జరిగే సంతకు వచ్చే వేల మంది వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే సులాబ్ కాంప్లెక్స్ నెలకొల్పి ఇబ్బందులను తొలగించాలి.

దుమ్ము ధూళితో వ్యాధులకు గురవుతున్నాం : నరేందర్ సోలంకి



నిత్యం పెద్ద పెద్ద వాహనాలు రహదారి గుండా వెళ్లడంతో దుమ్ము ధూళితో వ్యాధులకు గురవుతున్నామని, చౌరస్తాలో వివిధ వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వ్యాపారస్తులు, బ్యాంకులకు వచ్చే ఖాతాదారులు వివిధ వ్యాధులు వచ్చి మంచాన పడుతున్నారు. వెంటనే డివైడర్‌ను ఏర్పాటు చేసి రహదారిని బాగు చేయాలి.

పల్లె బస్సు ఎరగని పాకాల గ్రామం..!

- మా ఊరికి బస్సు సౌకర్యం కల్పించండి

నవతెలంగాణ-కొడకండ్ల



మా ఊరి పేరు పాకాల గ్రామం... కొడకండ్ల మండల కేంద్రానికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. తొర్రూర్ వయా కొడకండ్ల జనగాం హైవే రోడ్డుకు మూడు కిలోమీటర్ల లింక్ రోడ్ ఉంటుంది. నిత్యం తొర్రూర్ డిపో ఆర్టీసీ బస్సులు తొర్రూర్ టు హైదరాబాద్-హైదరాబాద్ టు తొర్రూర్ తిరుగుతూ ఉంటాయి. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డిలు ఆర్టీసీ అధికారులతో సంప్రదింపులు జరిపి ప్రత్యేక బస్సులు కాకుండా నిత్యం తిరుగుతున్న ఆర్టీసీ బస్సులను ఉదయం, మధ్యాహ్నం, సాయంకాలం వేళల్లో పాకాల గ్రామంలోకి బస్సులు వచ్చేలా చూడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. గత తెలుగుదేశం, కాంగ్రెస్ పాలక వర్గ ప్రభుత్వాల్లో పాకాల గ్రామానికి కంకర రోడ్డు ఉన్నప్పుడే రెండు ట్రిప్పులు ఎర్ర బస్సు సౌకర్యం ఉండేదని... బీటీ రోడ్ ఏర్పడిన అనంతరం గత తొమ్మిది సంవత్సరాల కాలంలో పాకాల గ్రామానికి పల్లె బస్సు సౌకర్యం ఎరుగక విద్యార్థులు పాఠశాల, కళాశాలకు వెళ్లాలన్న దూర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు బస్సు సౌకర్యం లేక కాలినడకన మూడు కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి పాకాల గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి : వలికి రాములు



పాకాల గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు పాఠశాలకు, కళాశాలకు పోదాం అన్న, గ్రామ ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేనందున నానా తంటాలు పడుతూ కాలినడకన బైపాస్ రోడ్డు వరకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని, పాలకులు, అధికారులు మా గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలి.



బీఆర్ఎస్ నేతలు... నీచ రాజకీయాలు మానుకోవాలి

- రైతుల పట్ల బీఆర్ఎస్ ది మొసలి కన్నీరే..
- చీఫ్ విప్ జాటోత్ రామచంద్ర నాయక్
- ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

బీఆర్ఎస్ నేతలు ఇకనైనా నీచ రాజకీయాలు మానుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్ జాటోత్ రామచంద్రు నాయక్, పాలకుర్తిఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం రెడ్డికుంట తండాలో జాటోత్ నెహ్రూ నాయక్ ఇంట్లో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రజలంతా గమనిస్తున్నారని, రైతుల పట్ల బీఆర్ఎస్ నాయకులది మొసలి కన్నీరే అని విమర్శించారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కాల్వ కూడా తవ్విన దాఖలా లేవని దుయ్యబట్టారు. కమిషన్లకు కక్కుర్తిపడి బీఆర్ఎస్ నాయకులు చెన్నూర్ రిజర్వాయర్ ప్రారంభించలేదన్నారు. మూడు సార్లు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా, 5 సంవత్సరాలు మంత్రి పదవి అనుభవించిన ఎర్రబెల్లి పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులు ఎందుకు పూర్తి చేయలేదో రైతులకు చెప్పాలని డిమాండ్ చేసారు. ఇప్పుడు ఫోటోలకు ఫోజులిస్తూ, రైతుల కోసం మొసలి కన్నీరు కారవడం విడ్డురంగా ఉంది అని వాపోయారు. అధికారం పోయేసరికి బీఆర్ఎస్ నాయకుల మతి భ్రమించినట్లుగా మాట్లాడుతున్నారన్నారు. గతంలో బీఆర్ఎస్ రైతులకు నష్ట పరిహారం ఎంత అందించిందో తెలపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందని పునరుద్ఘాటించారు. ప్రాజెక్టుల్లో నీరు లేక, సాగుకు పూర్తిస్థాయిలో నీరు అందించలేకపోతున్నామని, నీరు అందించేందుకు సాధ్యమైనంత వరకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల మాయ మాటలను ప్రజలు నమ్మొద్దని, రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నింటిని త్వరలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేస్తుందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల ఇంచార్జ్ విజయ్ పాల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పొడిసెట్టి సైదులు గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్ రావు సేవలు మరువలేనివి

- శ్రద్ధాంజలి ఘటించిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-పెద్దవంగర



పేదల వైద్యుడిగా, నిస్వార్థ రాజకీయ నేతగా మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ డాక్టర్ సుధాకర్ రావు అందించిన సేవలు మరువలేనివని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ జాటోత్ రామచంద్రు నాయక్, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యేలు హరీష్ రావు, కడియం శ్రీహరి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్ అన్నారు. ఆదివారం వడ్డెకొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన సుధాకర్ రావు సంతాప సభకు పలువురు ప్రజాప్రతినిధులు హాజరై, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల వైద్యుడిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఒకేసారి ఎమ్మెల్యేగా పనిచేసిన నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. రాజకీయాల్లో నిజాయితీగా, నిస్వార్థంగా పని చేస్తూ సామాన్య కార్యకర్తలకు అండగా నిలిచిన జననేతగా, జనం గుండెల్లో సుధాకర్ రావు చెరగని ముద్ర వేసుకున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రం గొప్ప వైద్యుడి సేవలను కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, ప్రవీణ్ రావు, ముద్దసాని సురేష్, కాకిరాల హరిప్రసాద్, ఈదురు ఐలయ్య, ముత్తినేని శ్రీనివాస్, బానోత్ వెంకన్న, శ్రీరాం సంజయ్ కుమార్, తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, మొర్రిగాడుదుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మెపా సోషల్ మీడియా ఇంచార్జీగా శ్రీనాథ్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

హైదరాబాద్‌లోని మెపా కేంద్ర కార్యాలయంలో జరిగిన మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామానికి చెందిన చెన్నబోయిన శ్రీనాథ్ ముదిరాజ్‌ను మెపా తెలంగాణ సోషల్ మీడియా ఇంచార్జిగా రాష్ట్ర కమిటీ తీర్మానం మేరకు నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బోట్ల పల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ బోయినీ జగన్ మోహన్ ముదిరాజ్‌లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చెన్నబోయిన శ్రీనాథ్ ముదిరాజ్‌కు సంఘాలకు అతీతంగా శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా శ్రీనాథ్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతి అభివృద్ధి ఐక్యత కోసం అందరినీ కలుపుకుని ముందుకు వెళతామని, ముదిరాజ్‌ల రిజర్వేషన్ సాధన కోసం కలిసి కట్టుగా కృషి చేస్తానని, అందుకోసం ఐక్య ఉద్యమాలు చేస్తామని అన్నారు. నాపై నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర కమిటీ సభ్యులకు, అన్ని జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు, వివిధ మండలాల, గ్రామాల మెపా బాధ్యులు ధన్యవాదాలు తెలిపారు.



ఘనంగా హోళీ సంబరాలు

నవతెలంగాణ-బయ్యారం



రంగుల పండుగ కేరింతలు, ఆనందోత్సవాల మధ్య ఆదివారం ప్రజలు హోలీ పండుగను జరుపుకొన్నారు. పల్లె, పట్టణం ఏ వీధిలో చూసినా హోలీ వేడుకలు కనువిందు చేశాయి. చిన్నారులు, యవతీయువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. పలుచోట్ల కామదహనం నిర్వహించారు. చిన్నాపెద్దా కలిసి ఆడిపాడుతూ.. రంగులు పూసుకుంటూ సందడి చేశారు.

మర్రిమిట్టలో బొడ్రాయి, హనుమాన్ తిరుగు పండుగ

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో బొడ్రాయి, హనుమాన్ ఒక సంవత్సరం తిరుగు పండుగ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించారు. గూడూరుకి చెందిన ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు చీర బిక్షపతి, బొడ్రాయి, హనుమాన్ అభివృద్ధికి రెండు లక్షల రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివారం బిక్షపతిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు పూణ్యాం ఎర్రయ్య, చల్‌పూరి వెంకన్న, గుమ్మడి సుధాకర్, శ్రీశైలం, నాగరాజు, నగేష్, సునీల్, కుమారస్వామి, సాంబయ్య, వీరస్వామి, సదయ్య, రమేష్, చిట్టిబాబు, సంజీవ తదితరులు పాల్గొన్నారు.



టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్

టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలని టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక టిఎస్ యూటీఎఫ్ భవన్‌లో అధ్యక్షులు ఎ.మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉపాధ్యాయ నిరుద్యోగులకు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష ఫీజును ఒక్కో పేపర్‌కు రూ. 1000లకు పెంచడం బాధాకరం అన్నారు. గత ప్రభుత్వంలో ఒక్కో పేపర్‌కు రూ.300ల చొప్పున పేపర్ 1,2లకు కలిపి రూ.600లు ఉండగా ఈ ప్రభుత్వం రూ.2000లకు పెంచడం నిరోద్యోగులకు ఆర్థికంగా పెను భారం అవుతుందని, ఇది సరికాదని ప్రభుత్వం దీనిపై పునరాలోచన చేసి టెట్ పరీక్ష ఫీజును తగ్గించాలన్నారు. అదే విధంగా సర్వీస్‌లో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రమోషన్లలో టెట్ తప్పనిసరి చేసినందున, ప్రస్తుతం బిఇడి, డిఎడ్ చేసిన రెగ్యులర్ వారితో కలిపి టెట్ నిర్వహిస్తే ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు పాస్ కావడం కష్టం కావున ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించి ప్రమోషన్స్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, కోశాధికారి కె నాగమల్లయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్ జి వివేక్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడలతో సమిష్టితత్వం పెరుగుతుంది

- ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్

నవతెలంగాణ-మహబూబాబాద్

క్రీడల ద్వారా సమిష్టితత్వం పెరుగుతుందని రాబోయే ఎన్నికల్లో అధికార యంత్రం సమర్థవంతంగా పనిచేయాలనిజిల్లా ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ ఆధ్వర్యంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య నేతృత్వంలో మహబూబాబాద్ సబ్ డివిజన్ పోలీస్ టీం వర్సెస్ తొర్రూర్ సబ్ డివిజన్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు పోలీస్ ఉద్యోగం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, తమ కర్తవ్యం నిర్వహణలో భాగంగా రేయింభవళ్లు పని చేయాల్సి ఉంటుందన్నారు. పోటీల్లో మహబూబాబాద్ సబ్ డివిజన్ 12 ఓవర్లకు 90 పరుగులు చేయగా, తొర్రూర్ జట్టు 91 పరుగులు చేసి విజయం సాధించింది.



ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా జరుపుకోవాలి

- ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు రామయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా జరుపుకోవాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు పార్నంది రామయ్య కోరారు. ఆదివారం స్థానిక నలంద డిగ్రీ కళాశాలలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశం సంఘ జిల్లా అధ్యక్షులు మద్దెల వీరస్వామి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా పార్నంది రామయ్య మాట్లాడుతూ ఏప్రిల్ 5న భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి, 11న భారత సామాజిక విప్లవ పురుషుడు మాత్మ జ్యోతిరావు పూలే జయంతి, 14న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి అని పేర్కొన్నారు. వారి జయంతి ఉత్సవాలకు దళిత గిరిజన బహుజన వర్గాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్ మాట్లాడుతూ అణగారిన వర్గాలను పైకి తీసుకుని రావడానికి నిరంతరం కృషి చేసి ప్రజల హృదయాల్లో సుస్థిరంగా నిలిచిపోయిన యోధులని అన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ బద్రి నాయక్, జిల్లానాయకులు దాసరి మహేందర్, గూగులోత్ లాలు నాయక్, మేడ వెంకటేశ్వర్లు, గూగులోత్ దేవ్ సింగ్, కడారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముస్లీం కమిటీ అధ్యక్షులుగా షేక్ ఖాదర్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ముస్లింలు కేసముద్రం విలేజ్ మసీదు వద్ద ఆదివారం నిర్వహించిన సమావేశంలో ముస్లింలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలనుచర్చించారు. ఈసమావేశంలో ముస్లిం మండల అధ్యక్షులుగా షేక్ ఖాదర్‌ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. గౌరవ సలహాదారులుగా కేసముద్రం స్టేషన్‌కు చెందిన మహమ్మద్ హాఫీజ్, పెనుగొండ గ్రామానికి చెందిన షేక్ జావిద్ పాషలను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అర్పనపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాదర్, ఉపాధ్యక్షులుగా షేక్ మైబు సుభాని (అమీనాపురం), సయ్యద్ ఖాదర్ (పెనుగొండ), మహమ్మద్ యాకూబ్ పాషా (ఉప్పరపల్లి), షేక్ సర్వర్ (కేసముద్రం విలేజ్), ప్రధాన కార్యదర్శిగా కేసముద్రం స్టేషన్‌కు చెందిన షేక్ నయీం,సహాయ కార్యదర్శులుగా మహమ్మద్ అంకూస్ (రంగాపురం), మహమ్మద్ గఫార్ (కేసముద్రం స్టేషన్), షేక్ బాష్మియా (మహమూద్ పట్నం), మహ్మద్ యాకూబ్ పాషా (కల్వాల), కోశాధికారిగా షేక్ అక్బర్ (కేసముద్రం విలేజ్), సభ్యులుగా సయ్యద్ యాకూబ్ పెనుగొండ, మహమ్మద్ జావిద్ కేసముద్రం విలేజ్, మహమ్మద్ రఫీ కేసముద్రం విలేజ్, మహమ్మద్ నబిసాబ్ అర్పనపల్లి, మహమ్మద్ ఖాజా రంగాపురం, మహమ్మద్ సైదులు కోరుకొండపల్లి, డాక్టర్ మహమ్మద్ తాజుద్దీన్ ఇంటికన్నె, సలీంపాషా ఉప్పరపల్లి, మహమ్మద్ అమీర్ అర్పనపల్లి, షేక్ రఫీ అన్నారం, షేక్ చాంద్ పాషా అర్పనపల్లి, షేక్ సలీం అమీనాపురం ఎన్నుకున్నారు.



పేదల గుడిసెలను కూల్చి వేయడం దారుణం

- గుడిసెల గూల్చివేతను అడ్డుకున్న సీపీఎం
- పేదలపై దౌర్జన్యాన్ని ఖండించిన సీపీఎం పట్టణ కార్యదర్శి

బానోతు సీతారాం నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

వివిధ కాలనీల్లో నిరు పేదలు వేసుకున్న గుడిసెలను రెవెన్యూ, పోలీస్, మున్సిపాలిటీ అధికారులు అక్రమ నిర్మాణం పేరుతో కూల్చివేయడం దారుణమని సీపీఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని సీపీఎం భూ పోరాట గుడిసె కేంద్రాల కవితాకాలనీ, రాహుల్ నగర్‌తో పాటు పట్టణంలోని వివిధ కాలనీల్లో పేదలు వేసుకున్న గుడిసెలను కూల్చి వేయటానికి వచ్చిన రెవెన్యూ, పోలీస్, మున్సిపాలిటీ అధికారులను సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అడ్డుకోవడం జరిగింది. దీంతో అధికారులు వెళ్లిపోవడం జరిగింది. ఈ సందర్భంగా గుడిసేవాసులతో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు తోట శ్రీనివాస్ అధ్యక్షత వహించగా సీపీఎం పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణంలో వివిధ కాలనీల్లో నిరు పేదలు వేసుకున్న గుడిసెలను రెవెన్యూ, పోలీస్, మున్సిపాలిటీ అధికారులు అక్రమ నిర్మాణం పేరుతో కూల్చి వేయడం దారుణమన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించిన జీవో నెం. 58, 59 లలో పట్టాలకోసం ప్రభుత్వనికి ఆన్‌లైన్ ద్వారా అప్లయ్ చేసుకొని డబ్బులు కట్టుకొని ఉన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటిలో పేదలకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు అమలు చేస్తానని ప్రకటించి వాటిని అమలు చేయకుండా బడాబాబులు ఆక్రమించిన అనేక భూములను వదిలేసి 60 గజాల్లో నిర్మించుకున్న పేదల ఇండ్లను తొలిగించడం అన్యాయం అన్నారు.



ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యేలు జోక్యం చేసుకుని సంబంధించిన అధికారులతో మాట్లాడి అట్టి కూల్చివేతలను ఆపాలన్నారు. లేని పక్షాన ప్రజలను సమీకరించి ప్రజాపోరాట చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు యమగని వెంకన్న, బానోతు వెంకన్న, గుడిసెవాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణలో మీడియా పాత్ర కీలకం

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఎన్నికల నిర్వహణలో మీడియా కీలకపాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మొదటి అంతస్తులో ఉన్న కంట్రోల్ రూమ్లను శనివారం రాత్రి ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు సమాచారం అందించడం కోసం, వివిధ రాజకీయ పార్టీల ప్రచార అనుమతుల నిమిత్తం మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ,మీడియా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికలు సజావుగా సాగడంలో మీడియా కీలకపాత్ర వహించాల్సి ఉంటుందని, అందుకు ప్రతి ఒక్క పాత్రికేయులు సహకరించాలని ఆయన కోరారు.



ఆయన వెంట అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ ఫీల్డ్, పబ్లిసిటీ ఆఫీసర్ సూరినేని శ్రీధర్, ఎంసీఎంసీ నోడల్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, ఏంసిసి నోడల్ ఆఫీసర్ నర్మద పాల్గొన్నారు.



కోయల జాతరను ప్రభుత్వం గుర్తించాలి

నవతెలంగాణ-గంగారాం

ఆదివాసీ కోయ ఇలవేల్పుల పండుగలను గొలుసుకట్టు జాతరలుగా ప్రభుత్వమే నిర్వహించి పిల్ల జాతరలకు నిధులు వెచ్చించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం గంగారం మండల కేంద్రంలో చింత ఇంటి పేరు ఇలవేల్పు కాసాలానాయుడు జాతరకు కొమురం ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ కోయల ఆరాధ్య దైవం సమ్మక్క-సారలమ్మ మేడారం జాతర హుండి ఆదాయం నుండి కొంత నిధులను వెచ్చించి కోయ ఇలవేల్పుల పిల్ల జాతరలను ప్రభుత్వమే నిర్వహించి ఆదివాసీ కోయ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలన్నారు. ఆదివాసీ పుట్టుక,పెళ్లి, పండుగ, చావు జీవిత చక్రం లాగా ఉంటుందన్నారు. ఆదివాసీ కోయ ఇలవేల్పుల పండుగలను, చట్టాలను రక్షించి వారి ఎదుగుదలకు నేటి ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ నిర్మల, పరిశోధక విద్యార్థులు సుజిత్ చాకి, కాశాలనయుడు తలపతి చింత వజ్జయ్య, చింత రవి, గ్రామ పెద్దలు బుర్కా యాదగిరి, చింత బక్కయ్య, చింత కన్నయ్య, చింత నర్సయ్య, ఆదివాసీ తలపతుల సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు యాప లక్ష్మణ్ రావు, పిసా కమిటీ మండల అధ్యక్షులు ఈక సురేందర్, పర్శిక వీరస్వామి పాల్గొన్నారు.

నాటు సారా స్వాధీనం - కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

అక్రమంగా ఇంట్లో అమ్మకానికి ఉంచిన నాటు సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసిన సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని అంజనా పురం, పెద్ద కిష్టాపురం ఏరియాలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అంజనాపురం గ్రామానికి చెందిన గుగులోత్ మహేష్ అనే వ్యక్తి ఇంట్లో నిల్వ ఉంచిన ఇరవై వేల రూపాయల విలువ చేసే 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కురుమ సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డికి వినతి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కురుమ సంఘం కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కురుమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని బేరువాడ గ్రామ మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య కురుమ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు చీర అశోక్ కురుమ, గౌరవ అధ్యక్షులు ముదిగిరి సాంబయ్య కురుమ మాట్లాడుతూ కురుమలు, గొల్లలు వేరువేరు కేటగిరిలో కురుమలు బీసీ-బీ-11, గొల్లలు బీసీ-డీ-33 లో ఉన్నందున మా కురుమలకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వేం నరేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి తప్పకుండా నా వంతు సహకారం అందిస్తానని మీ కార్పొరేషన్‌ను తప్పకుండా ఏర్పాటు అయ్యే విధంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా కురుమ సంఘం కమ్యూనిటీ హాల్ గురించి కూడా చర్చించారు. కురుమలకు మహబూబాబాద్ జిల్లాలో



నా వంతు సహాయంగా తప్పకుండా కమ్యూనిటీ హాల్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు గొండ్ల యాదగిరి, ఉపాధ్యక్షులు ఏరా ముత్తయ్య, కోరే దేవేందర్, జూకంటి కుమారస్వామి, ముదిరి కుమార్ స్వామి, కంచ మొగిలి, బండి వెంకన్న కంచ కుమార్‌స్వామి, కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.



బావిలో జారీ పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-బయ్యారం

ప్రమాదవశాత్తు బావిలో జారి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెంకట్రాంపురం గ్రామానికి చెందిన కందుకూరి వీరన్న (36) బయ్యారం చివర జాఫ్రాబాద్ రహదారి ప్రక్కన పట్టయ్య బావిలో గేదెలు మేపుతూ ప్రమాదవశాత్తు బావిలో జారీ పడి మృతి చెందినట్లు తెలిపారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

- రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందాల రమేష్

నవతెలంగాణ-మరిపెడ

దేశం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ నేటి యువతరానికి స్ఫూర్తి అని యువతకు స్ఫూర్తితో ఉపాధికై ఉద్యమించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందల రమేష్ పిలుపు నిచ్చారు. శనివారం రాత్రి మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో భగత్‌సింగ్ వర్థంతిని ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే దేశం కోసం పని చేయాలని ఆనాడే వారికి ఆలోచన రావడం గొప్ప విషయమన్నారు. దేశం కోసం జరిగిన పోరాటంలో యువతను చైతన్యవంతం చేయడంలో వారు అగ్ర భాగాన నిలిచారన్నారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మతోన్మాదాన్నివ్యతిరేకిస్తూనే ప్రజల్లో ఉన్న మూఢవిశ్వాసాలను తొలగించడంలో వారు కీలక పాత్రను పోషించారన్నారు. అమరవీరులస్ఫూర్తితో దేశంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు అల్లి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, డివైఎఫ్ఐ నాయకులు షరీఫ్, రేఖ శ్రీనివాస్, గంధసిరి పుల్లయ్య, గంగాధర్, ఉప్పలయ్య పాల్గొన్నారు.



వంద రోజుల పాలనలో కాంగ్రెస్ వైఫల్యం

- నియోజకవర్గం ఇన్చార్జి రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

వంద రోజుల పాలనలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా వైఫల్యం చెందిందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించడం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి లేగా రాం మోహన్ రెడ్డి తెలిపారు. ఆదివారం తొర్రూరులో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ఆద్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఝాన్సీ, యశస్వినిల నాయకత్వంపై విశ్వాసం రోజు రోజుకు తగ్గిపోతుందని, దొర పాలన పోయి దొరసాని పాలన వచ్చిందని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎర్రబెల్లి దయాకర్ రావు జైలు కెళ్ళడం ఖాయమని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కన్నయ్య,జిల్లా నాయకులు రంగు రాములు, సాయిని ఝాన్సీ, తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, బేడ బుడుగ జంగం జాతీయ నాయకులు కిన్నెర యాదగిరి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మంగళపళ్లి యాకయ్య, జిల్లా, మండల నాయకులు నవీన్ రెడ్డి, గడల శేఖర్, గట్ల భరత్, నూనె అనిల్, యువ మోర్చా అర్బన్ అధ్యక్షుడు కాగు నవీన్, శక్తి కేంద్రం ఇంచార్జీలు విజయ్ కుమార్, వినయ్ శర్మ, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రాజ్ కుమార్, యువ మోర్చా అర్బన్ ప్రధాన కార్యదర్శి నూకల నవీన్ పాల్గొన్నారు.



సామర్థ్యంలేని సెల్ ఫోన్‌తో సర్వేలు..!

- అంగన్వాడీలపై పని భారం

నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీలపై మరో పని భారంపెంచింది.సామర్థ్యంలేని సెల్‌ఫోన్లతో సర్వే ద్వారా కుటుంబ వివరాలనునమోదు చేయాలని ప్రభుత్వం ఒత్తిడి తెస్తుంది.దీంతో జిల్లాలో ఉన్న అంగన్వాడీలు ఈ సర్వేతో అనేక సమస్యలతో సతమతమవుతున్నారని పలువురు అంగన్వాడి టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానం విపరీతంగా హెచ్చరిల్లిపోతుంటే ప్రభుత్వం అంగన్వాడికి టీచర్లకు కేటాయించిన సెల్ ఫోన్లు మాత్రం 2-జీ సామర్థ్యం కలిగి ఉండడంతో ఒక్కొక్క కుటుంబం సర్వే 20 నిమిషాలు 30 నిమిషాలు పడుతుందని సమయం పడుతుందని పలువురు టీచర్లు వాపోతున్నారు. 4-జీ, 5-జీ నెట్వర్క్ ద్వారా రాజకీయ నాయకులు విస్తృతంగా ప్రచారం చేసుకుంటుండగా ఐసిడిఎస్ అంగన్వాడి కేంద్రాలు పేదలకు ఉపయోగపడే కుటుంబ నమోదు వివరాలను సేకరించడంలో సామర్థ్యం లేని ఫోన్‌లను ఉపయోగించడం విడ్డూరంగా ఉందని పలువురు గర్భిణీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెట్వర్క్ సక్రమంగా లేకపోవడంతో ఆధార్ కార్డు కుటుంబ వివరాలు సకాలంలో నమోదు కావడం లేదని పలువురు అంగన్వాడి టీచర్లు పేర్కొంటున్నారు.



మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 1437 అంగన్వాడి కేంద్రాలు ఉండగా 1355 మంది టీచర్లు ఇంటింటికి వెళ్లి కుటుంబ వివరాలను నమోదు చేసే సర్వేలో నిమగ్నమై ఉన్నారు. అంగన్వాడి కేంద్రాలలో 1,118 ఆయాలు పనిచేస్తున్నట్లు సమాచారం. టీచర్లు మొత్తం సర్వేలో ఉండడంతో అంగన్వాడి కేంద్రాల నిర్వహణ బాధ్యతను ప్రభుత్వం ఆయాలపై పని భారం అవుతుందని వారు తెలిపారు. ఆయాలు అరిగోషాలు పడుతున్నట్లు తెలిపారు. లక్షలాదిమంది కుటుంబాల వివరాలను అంగన్వాడి డేటాలో ఎంటర్ చేయడానికి టీచర్లు ముప్పు తిప్పల పడుతున్నారు. అంగన్వాడి టీచర్లకు కేటాయించిన పాత సెల్ఫోన్లను రద్దుచేసి 5-జీ డేటాసామర్థ్యం కలిగిన సెల్ ఫోన్లు ఇవ్వాలని పలువురు టీచర్లు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

అంగన్వాడీ సెంటర్‌లకు ట్యాబ్‌లు ఇవ్వాలి...

ఇంటర్నెట్ తదితర యాప్‌లతో శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచం పరుగులు పెడుతుంటే.. అంగన్వాడీలకు మాత్రం2-జీ సామర్థ్యం లేని సెల్ ఫోనులతో సర్వేలు ఎలా చేస్తారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని అంగన్వాడీల ద్వారా చేయిస్తున్నారని దీంతో పని భారం పెరిగిందన్నారు. దీంతో సర్వేల సందర్భంగా అంగన్వాడి టీచర్లకు తిప్పలు తప్పడం లేదని ఆమె పేర్కొన్నారు. 4-జీ, 5-జీ సామర్థ్యం కలిగిన ట్యాబ్‌లను అంగన్వాడి సెంటర్లకు ఇవ్వాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.



బెస్త సంపూర్ణ (జిల్లా అధ్యక్షురాలు)
అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్,

విస్తృతంగా పోలీసుల తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహారాష్ట్రలోని గడిచిరోళ్ల జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టులు తెలంగాణ- మహారాష్ట్ర బంద్ ఇవ్వడంతో బంద్ ఇవ్వడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా మహదేవపూర్ సీఐ రాజేశ్వరరావు, ఎస్సై ప్రసాద్మరియు, కాళేశ్వరం పలివెల ఎస్సైలుభవాని సేన తామస్‌రెడ్డి గోదావరి సరిహద్దు ప్రాంతాల విస్తతంగా తనిఖీలు చేపట్టారు. మహదేవ్‌పూర్ ఎస్సై సూరారం, రాపెల్లి కోట, అంబటిపెల్లి, మేడిగడ్డ ప్రాంతాలలో విస్తతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలు వాహనాల తనిఖీలు చేపట్టి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. పలిమల్ల మండలంలో కాళేశ్వరం అంతరాష్ట్ర బ్రిడ్జి వద్దవాహనం దానికి చేపట్టారు. మావోయిస్టులు ఇచ్చిన బంద్ ప్రశాంతంగా ముగిసింది.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని జడలపేట ఉన్నత పాఠశాల లో 2001-02 లో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఉన్నత పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సమ్మేళనం లో అప్పటి పూర్వ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని అప్పటి జ్ఞాపకాలను ప్రస్తుత పరిస్థితులను వారు చేస్తున్న పనులను నెమరు వేసుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.గురువులు ఉపదేశించిన బోధన విషయాలను గుర్తు చేసుకుంటూ ప్రతీ విద్యార్థి పాత రోజులను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థుల స్పీచ్ లు పాటలు,ఆటలతో సంబరాలు జరుపుకున్నారు. అప్పటి గురువులు శ్రీరాముల బుచ్చయ్య, దోర్ల సమ్మి రెడ్డి బోనాలసంధ్యా రాని,రాహుల్, కామిడి సతీష్‌రెడ్డి,పద్మనర్సయ్య పాల్గొన్నారు.



శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని బుస్సాపురంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. ఆదివారం గ్రామంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా ఎదుర్కోలు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం హెూలీ పండగ సందర్భంగా రాత్రి స్వామి వారి కళ్యాణ మహెూత్సవం వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కళ్యాణానికి అందరూ ఆహ్వానితులేనని , కళ్యాణానతరము అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సాక్షాత్తు స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహెూత్సవానికి ప్రజలు వేలాదిగా తరలిరావాలని ఆహ్వానించారు. ఈ కళ్యాణ మహెూత్సవ కార్యక్రమంలో గ్రామం నుండి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణ కార్యక్రమాల నిర్వహణ చేస్తున్నారు. తోరణ బంధం పెళ్లి పందిరి వంటి కార్యక్రమాలను పూర్తిచేసుకుని కళ్యాణానికి సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.



వడదెబ్బ గురై వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-ఏటూర్ నాగారం ఐటీడీఏ

ఏటూరు నాగారం బస్టాండ్ ప్రాంతంలో వడదెబ్బ గురై పోశెట్టి లక్ష్మీనరసమ్మ (60) అనే వృద్ధురాలు ఆదివారం మృతి చెందింది. కన్నాయి గూడెం మండలం సింగారం గ్రామానికి చెందిన లక్ష్మీనరసింహ ఆరోగ్యం సరిగా లేకపోవడంతో వైద్య చికిత్స కోసం ఏటూరునాగారం వచ్చింది. బస్సు దిగి వెళ్తుండగా సొమ్మసిల్లి పడిపోయింది. గమనించిన వారు అంబులెన్స్ సమాచారం ఇచ్చారు. ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా గమనించిన వైద్యులు అప్పటికే మతి చెందిందని తెలిపారు.

20లీటర్ల గుడుంబా స్వాధీనం

నవతెలంగాణ-గోవిందరావుపేట

20 లీటర్ల ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థమైన గుడుంబాను కలిగి ఉన్న వ్యక్తిని ఆదివారం అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పసర ఎస్ఐ ఏ రాజకుమార్ తెలిపారు. ఎస్ ఐ కథనం ప్రకారం తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు రాంనాగర్ గ్రామం లో గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్నారు అని సమాచారం రాగా ఆ గ్రామము లో తనిఖీ చేయగా ఆ గ్రామానికి చెందిన భూక్య అమర్ సింగ్ రాంనగర్ అను వ్యక్తి ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేసి విక్రయిస్తుండటం తో అతడిని పట్టుకొని అతని నుండి 20 లీ గుడుంబాని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పసర ఎస్ఐ కమలాకర్ మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేసిన విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.



బంద్ నేపథ్యంలో పోలీసుల విస్తృత తనిఖీలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మహారాష్ట్ర లోని గడ్చిరోలి ప్రాంతం లో జరిగిన ఎన్కౌంటర్ కు నిరసనగా మావోయిస్టులు బంద్ పలికిన నేపథ్యంలో పసర పోలీసులు అప్రమత్తమయ్యారు. శనివారం ఎస్ ఐ కమలాకర్ అద్వర్యం లో విస్తత వాహన తనిఖీ లు చేపట్టడం తో పాటు జాతీయ రహదారిపై అర్ధరాత్రి పూట ఆకస్మిక తనిఖీ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. వాహనాలను ఆపి అందులో ఉన్న వ్యక్తుల వివరాలు ఆడిగితెలుసుకోవటం జరిగింది.అనుమానం వచ్చిన అందరిని ప్రశ్నించిచటం జరిగింది. ఈ సందర్బంగా ఎస్గాఐ కమలాకర్ మాట్లాడుతూ మావోయిస్టు లకు సంబంధించిన ఏ చిన్న సమాచారం ఉన్న తమకు తెలియచేయాలని చెప్పారు. మావోయిస్టు లకు సహకరిస్తూ చట్టవ్యతిరేకమైన పనులకు పాల్పడితే చర్యలు తప్పవని చెప్పటం జరిగింది.

సీనియర్ పాత్రికేయుడు మృతి

నవతెలంగాణ-మొగుళపల్లి

మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు తంగళ్ళపల్లి రాజు అనారోగ్యంతో హన్మకొండలోని ఓ ప్రవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు.గతంలో పలు పత్రికలలో పాత్రికేయుడుగా సేవలను అందించారుఆయన భౌతిక దేహానికి మాజీ రైతు రుణవిమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్ పూలమాల వేసి నివాళులర్పించారు.మతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సివిల్ కోర్టు జడ్జి చిలుకమారి పంచాక్షరీ, చిట్యాల మాజీ మార్కెట్ చైర్మన్ కొడారి రమేష్,టేకుమట్ల ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు సంగి రవి, సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు చదువు అన్నారెడ్డి,పిఏసీఎస్ చైర్మన్ నరసింగరావు, మాజీ సర్పంచ్ లు ధర్మారావు, అరవింద్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, రాములు,చంద్రమౌళి, నాయకులు పున్నం చందర్‌రావు, రాజు, రమేష్, రఫీ పాల్గొన్నారు.

హోలీ సంబురాల్లో జాగ్రత్తలు పాటించాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

నేడు జరిగే హోలీ సంబురాల్లో జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ భావిష్ మిశ్రా తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ప్రజలకు హెూళీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ వసంత ఋతువును స్వాగతిస్తూ జరుపుకునే హెూళీ పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు హెూళి పండుగ జరుపుకునేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని రసాయనాలతో చేసిన రంగులు వాడడం వల్ల ఆరోగ్య సంబంధమైన సమస్యలు వచ్చే అవకాశం ఉన్నదని అందువల్ల సహజ సిద్ధమైన రంగులను వాడాలని తెలిపారు. చిన్న పిల్లలు రంగులు చల్లుకునే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. (రంగోలి ఆడిన) రంగులు చల్లుకున్న తదుపరి పిల్లలు, యువకులు చెరువులు బావులు, కాలువల్లో స్నానాలకు వెళ్లి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని, సంతోషం మాటున ప్రమాదం పొంచి ఉందని, ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు, నియంత్రణ చేయాలన్నారు. ఈ రంగుల హెూళి పండుగ వేళ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందపు రంగులు వెల్లి విరియాలని, ప్రజలందరూ ఆనందంగా, సంతోషంగా హెూళీ పండుగ జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆకాంక్షించారు.



మద్యం సేవించి వాహనాలు నడపొద్దు : ఎస్పీ

జిల్లా ప్రజలు హోలీ పడుగను ప్రశాంతంగా ప్రశాతంగా జరుపుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హెూలీ పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలకు పోలీసు శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సాంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చేయడం నేరమని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండుగను నిర వ్హహించుకోవాలని, రసాయన రంగులను ఉపయో గించవద్దని పేర్కొన్నారు. యువత హెూలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ వారికి సరైన పద్ధతినీ తెలియజేయాలని సూచించారు. వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ వంటివి మానుకోవాలని, తెలియని వారిపై రంగులు చల్లవద్దని ఎస్పి కిరణ్ ఖరే సూచించారు.

టేకుమట్ల : నేడు జరుపుకునే హెూలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని స్థానిక ఎస్సై ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఎస్ఐ మాట్లాడుతూ యువకులు, పిల్లలు హెూలీని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని చెరువుల్లోకి, బావుల్లోకి ఈతకు వెళ్లకూడదని, పండుగ ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై గుంపులు గుంపులుగా చేరి ఆడకూడదు అన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మండల ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ భూముల్లో ఇంటి అక్రమ నిర్మాణాలు

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని గాంధీనగర్ గ్రామంలోని గుట్టపైన ప్రభుత్వ భూముల్లో అక్రమ ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు. 204.205. సర్వే నెంబర్‌లో పుట్టగొడుగుల్లా ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకున్నప్పటికీ చిన్న రూములుగా తయారు చేసి భూములను కబ్జా చేస్తున్నారు. ఈ తాతంగాన్ని అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహ రించడంతో ఇంటి నిర్మాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకు వస్తున్నాయి. మిషన్ భగీరథకు వెళ్లే దారిలో సీసీ రోడ్డు వెంట అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలో ఇంటి నిర్మాణాలు చేపట్టొద్దని నిబంధనలో ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కి నిర్మాణాలు చేపట్టడం గమనార్హం. ఆ ప్రాంతంలో ఒక్కో గుంతకు 20 లక్షల చొప్పున అమ్మి చిన్నగా ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వ భూమిని కొన్న



అమ్మిన చట్టరీత్యా నేరం అయినప్పటికీ ఈ దందా ఆగడం లేదు. గాంధీనగర్ గ్రామం అంతా ప్రభుత్వ భూమి ఆ గ్రామస్తులు రెగ్యులేషన్ కోసం గత కొన్ని సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నారు. 59 జీవో ప్రకారం దరఖాస్తులు కూడా చేశారు. అయినప్పటికీ ఇప్పటి వరకు ఆ భూములు రెగ్యులరేషన్ కాలేదు. గాంధీనగర్ గ్రామం జంక్షన్ కావడం వల్ల ఆ భూములను కొనుగోలు చేసి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇంటి నిర్మాణాలను ఆపాలని కోరుతున్నారు.

భగత్‌సింగ్ ఆశయ సాధనే లక్ష్యంగా ఉద్యమిద్దాం

సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బిరెడ్డి సాంబశివ

నవతెలంగాణ-గోవిందరావుపేట

విప్లవ వీరుడు భగత్ సింగ్ ఆశయ సాధన లక్ష్యంగా ఉద్యమిద్దామని సీపీఐ(ఎం) జిల్లా సెక్రటరీ సభ్యులు బి రెడ్డి సాంబశివ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పసర గ్రామం సుందరయ్యనగర్‌లో భగత్‌సింగ్ 93వ వర్ధంతి సభను సిపిఐ (ఎం) నాయకులు నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాంబశివ హాజరై మాట్లాడారు. స్వాతంత్రం కోసం 23 ఏళ్ల వయసులో భగత్ సింగ్ తన ప్రాణాలను తన మిత్రుల ప్రాణాలు తణప్రాయంగా భావించి ఉరికొయ్యలను ముద్దాడం జరిగిందన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ భగత్ సింగ్ ఇచ్చిన నినాదం ఇప్పటికి వేయి గొంతుకుల స్వరంగా మార్ మోగుతోందని అన్నారు. భగత్ సింగ్ ప్రతి ఆశయం ప్రజల్లోకి వెళ్లిందని ఆశయాన్నే లక్ష్యంగా ప్రజలు కొనసాగుతున్నారని అన్నారు. భగత్ సింగ్ కు ఇప్పటివరకు భారతరత్న ఇవ్వకపోవడం దురదష్టకరమని అన్నారు. దీనితో కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాల కపట నీతి బట్టబయలు



అయిందని అన్నారు. ఓట్లు సీట్లు లక్ష్యంగా ఈ రెండు పార్టీలు అలవికాని హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పరిపాలన చేయలేక ఉక్కిరిబిక్కిరి అవుతోందని ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక పోతుందని అన్నారు. ఆచరణ సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పరిస్థితి ముందు నుయ్యి వెనక గొయ్యి లా తయారైందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రామనామ జపంతో మళ్లీ అధికారంలోకి రావాలని మత రాజకీయాలను రెచ్చగొడుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని సమయం ఆసన్నమైందని అన్నారు. మోసపు మాటలు వాగ్దానాలు హామీలు ఎంతో కాలం నిలువని ప్రజలు అర్థం చేసుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం నాయకులు మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి, పొదిళ్ల చిట్టిబాబు, గుండు రామస్వామి, రమేష్, మురళి, రాజేష్ , కవిత లతోపాటు ప్రజలు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆధార్ పార్టీని ఆదరించాలి...

రాష్ట్ర అధ్యక్షుడు ఈ డ శేషగిరిరావుగౌడ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బడుగు బలహీన వర్గాలఅందరి అభివద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ఆధార్ పార్టీని ఆదరించాలని ఆధార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఈడ శేషగిరిరావు గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్ లో సింధూరి హెూటల్ లో ఆధార్ పార్టీ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశం ఆధార్ పార్టీ భూపాలపల్లి జయశంకర్ జిల్లా అధ్యక్షులు తాళ్ల పెల్లి మధుసూదన్ గౌడ్ అధ్యక్షత వహించగా ఈడ శేషగిరిరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... పార్టీని స్థాపించి ఆరు నెలలు గడిచిన గడిచిన ఎన్నికల్లో ఆధార్ పార్టీకి ప్రజలు అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. నీళ్లు నిధులు నియామకాలు వంటి నినాదాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి అత్యధిక శాతం బీసీ వర్గం ప్రజలు ఉన్న వారి ఆర్థిక అభివద్ధికి ఏ ఇతర పార్టీలు రాజకీయంగా ఎదగడానికి అవకాశం ఇవ్వడం లేదని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీ వర్గం ప్రజల అభివద్ధి కోసం ఆధార్ పార్టీ స్థాపించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికల్లో ఆధార్ పార్టీ పోటీ చేస్తుందని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల పేద ప్రజల సమస్యలపై పోరాడతామని తెలిపారు. అనంతరం తాళ్లపల్లి



రమేష్ గౌడ్ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని శివశంకర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నం బిక్షపతి,మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్ర కుమార్ గౌడ్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు బండి భద్రయ్య, జిల్లా నాయకులు తీన్మార్ రవి పటేల్, పరకాల సమ్మయ్య గౌడ్, తడుక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జాతరలో పోలీసులకు భక్తులు సహకరించాలి

భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు

నవతెలంగాణ-రేగొండ

నేటి నుంచి జరిగే కోడవటంచ లక్ష్మీనరసింహస్వామి జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు భక్తులు సహకరించాలని భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు అన్నారు. ఆదివారం కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణంలో చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్ అధ్యక్షతన పోలీసులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు హాజరై మాట్లాడారు. దేవాదాయ శాఖ, ఆలయ కమిటీ సహకారంతో భక్తుల కొరకు పార్కింగ్ స్థలాలు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రథయాత్ర సమయంలో దర్శనం పార్కింగ్ సమయంలో పోలీసువారి సూచనలు భక్తులు పాటించాలని అన్నారు. జాతర బందోబస్తుకు వచ్చిన సిబ్బందికి డిఎస్పి సంపత్ రావు పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతరను విజయవంతం చేయాలని అన్నారు. భక్తులు పోలీసులు ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాల్లోనే వాహనాలను నిలవాలని అన్నారు. జాతరలో అక్కడక్కడ పోలీసు వారి సూచనలతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామని తెలిపారు. జాతరకు ఎలా చేరుకోవాలి, జాతర నుండి ఎలా బయటకు వెళ్లాలి అనే సూచిక ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో రేగొండ ఎస్సై రవి కుమార్, గణపురం టేకుమట్ల ఎస్సైలు ప్రసాద్, సాంబమూర్తి, శ్రీలత, శ్రావణ, అశోక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఆలయానికి లైట్లు, ఫ్యాన్లు విరాళం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని కాళేశ్వరం ఆలయానికి రామగుండ ఎన్టీపీసీ అధికారులు రూ.4లక్షలతో లైట్లు, ఫ్యాన్లను విరాళంగా అందజేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయన కార్యనిర్వాహణాధికారి ఎన్టీపీసీ అధికారులను కోరడంతో దేవస్థాన సుపరింటిండెంట్ బుర్రి శ్రీనివాస్‌గౌడ్‌కు అందజేశారు. అధికారులకు శ్రీ కాలేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో అభిషేకం చేయించి శ్రీ పార్వతి అమ్మవారి ఆలయంలో వేద పండితులు, అర్చక స్వాములు స్వామివారి శేష వస్త్రములు, తీర్థప్రసాదాలు అందజేశారు.కార్యక్రమంలో ఎస్.ప్రశాంత్ డీజీఎం ఆదేశ్ పాండే, రవి సభావత్ , వేముగంటి యుగేందర్ రావు, ఆరెల్లి సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు. ఇందుకుగాను ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గారికి మరియు ఎన్ టి పి సి యాజమాన్యం వారికి దేవస్థానం తరపున ఆలయ సూపరింటెండెంట్ ధన్యవాదములు తెలిపారు.



కాకతీయుల కట్టడాలను భావితరాలకు అందించాలి

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కట్టడాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కోటగుళ్ల ఆలయ పోషకులు పరకాల లలిత నర్సింగ్ హెూం నిర్వాహకులు డాక్టర్ లలితాదేవి రాజేశ్వర్‌ప్రసాద్ దంపతులు అన్నారు. శివరాత్రి ఉత్సవాల విజయవంతమైన సందర్భంగా ఆదివారం కోటగుల్లు పరిరక్షణ కమిటీతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ లలితాదేవి దంపతులతో పాటు భూపాలపల్లి జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా ఆలయంలో తమ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం ఎంతో ఉత్సాహంతో పనిచేస్తున్న కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ సభ్యులకు కతజ్ఞతలు తెలిపారు. ఆలయంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి తమవంతు సహాయ సహకారాలు ఉంటాయని కమిటీ సభ్యులందరికీ తాము అండగా ఉంటామని వారన్నారు. సమావేశం అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ లలితా దేవి రాజేశ్వరప్రసాద్ దంపతులతో పాటు డాక్టర్ కోడూరు నవీన్ కమార్ లను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



జాజిరి ఆటకు ఫోన్‌పేతో డబ్బులు వసూలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలో వినూత్నంగా జాజిరి ఆడుతున్న చిన్నారులు. ఆదివారం రాత్రి జాజిరి ఆడుతూ ఫోన్ పే ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నారు. చిన్నారుల తెలివితేటలకు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రజలు ఫోన్ పేలో డబ్బులు వేస్తున్నారు.